# S.Ch.V.P.M.R.Govt Degree College

Ganapavaram, Eluru District, A.P. 534198




## D.R.G. Government Degree College

...50 Years of Academic Excellence

Tadepalligudem-534166, West Godavari, A.P.

Reaccredited by NAAC with 'B' Grade

AFFILIATED TO ADI KAVI NANNAYA UNIVERSITY

# తొలకరి

# E-magazine

## DEPARTMENT OF TELUGU

## AUGUST– 2022



తొలి చినుకులు  నేలతల్లిని ముద్దాడి మురిపించగా

పచ్చని పైరును పైట చెంగుగా కప్పుకొని

ప్రకృతిని మనసుల్ని మనుషుల్ని

మార్మికంగా మార్దవంగా మౌనంగా పారవశ్యంతో

పరిమళించిన ఈ పచ్చని వేళ

ఇదిగో !

పులకరించిన 'తొలకరి' మలి పలకరింపు.

# Cheif Editors

Dr. M. Syam Bab

Sri. P. Madhuraju

# Editors

Dr. G. Venkataramana

Dr. S. Goplaiah

## Sub Editors

Peethala Sathya

Alekhya

Sumathi

Angel

Kirla Pallavi

Kakanjali

Sharon Keerthana

Dayamani

Jyothi

Maheswari

Renuka

Hemalatha

Vijaya Jyothi

KanaKanjali

Jyotshnasri

Siri

Harika

# విషయ సూచిక


కవరు పేజీ 1

పచ్చని పైరు చిత్రం 2

ఎడిటోరియల్ బోర్డు 3

విషయ సూచిక 4

సంపాదకీయం 5

తెలుగు భాష గొప్పతనం P.లక్ష్మి సిరి1 st B.S.C. (M.P.C.S) ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం 6

మాతృభాష మాధుర్యంలోని గొప్పతనం T. నాగేశ్వరి ,I B.Sc(BZC)ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం 7

ఎడారిలో నీటి ఊట – తెలుగువై.హారిక ,I బి.యస్సీ ఎంపిసిఎస్ ప్రభుత్వ డిగ్రీకళాశాల,గణపవరం 8

తేట నీటి వాగు – తెలుగు భాష–కుడిపూడి రేణుక, I BA ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం 9

ఆప్యాయతను నేర్పిన అమ్మ భాష–తెలుగువై. కృష్ణకుమారి I B Sc, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం. 9

వృద్ధాప్యం యాకూబ్ ( 1.9.2022) 10

నేస్తమా డా.మహేందర్ కట్కూరి 10

మన్ను భక్తి డా.మహేందర్ కట్కూరి 11

గబ్బిలమును గిజిగాడిని రంగరించి డా. టి. అక్కిరాజు IQAC కోఆర్డినేటర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 12

రెండు సాహితీ పర్వత శిఖరాలు–సినారె రావిశాస్త్రి సేకరణ : డా.జి.వెంకట రమణ,
తెలుగు శాఖాధ్యక్షులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా అంధ్ర ప్రదేశ్ 13

తాతకో నూలుపోగు– బండారు ప్రసాద మూర్తి , ప్రముఖ కవి,విమర్శకులు
సేకరణ : Ch.షారోన్ కీర్తన I.B.Com(CA) ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం 20

మోయలేని ఒక మధురానుభవం – బండారు ప్రసాద మూర్తి , ప్రముఖ కవి,విమర్శకులు 21

మానవత్వ పరిమళం ... సామూ కవిత్వండా. సుంకర గోపాలయ్య తెలుగు శాఖాధ్యక్షులు
DRG ప్రభుత్వడిగ్రీ కళాశాల, తాడేపల్లి గూడెం,పశ్చిమ గోదావరి జిల్లా ,ఆంధ్రప్రదేశ్. 22

నా తొలి అడుగులు–పరమాని స్వాతి II బియస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం 25

నా లోపలి నా కథ – దానం ఆశ్రిత II బి.ఎస్సి BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా 28

నలిగిన నా ఆత్మకథ – సరోజ II బి.ఎస్సి BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా 30

నేను నా పయనం చిట్టూరితేజ II బి.ఎస్సి BZCప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా 32

శ్రీ శ్రీ చమక్కులు సేకరణ : Y.యేసుపాదం I.B.Com CAప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా 37

గిడుగు రామమూర్తి పంతులు ఫోటో 38

# సంపాదకీయం

కేంద్ర ప్రభుత్వం , UGC, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ కలసి విద్యా విధానంలో వినూత్న మార్పులు తీసుకొస్తున్నాయి.అందులో నూతన విధ్యావిధానం NEP-2020 ప్రాముఖ్యమైనది . ఈ NEP-2020 ఫలితంగా విశ్వవిద్యాలయాల, డిగ్రీ కళాశాలల రూపురేఖలన్నీ మారబోతున్నాయి. ఇన్ని మార్పుల మధ్యలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో విద్యనందించడం,పరిశోధనాత్మక ఆలోచనల్ని రేకెత్తించడం , విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని పెంపొందించడం అనేవి అధ్యాపకుల ముందున్న సవాలుతో కూడిన అంశాలు . బోధన ,పరిశోధన , విశ్లేషణ , అన్నీ విద్యార్థుల్లో కలిగించాలి .

ఈ నాడు చదువులన్నీ ఎలక్ట్రానిక్ చదువులు అయిపోయాయి .ఎవరి చేతుల్లో చూసినా స్మార్ట్ ఫోన్ లు అలంకారాలుగా ఉంటాయి. విజ్ఞాన సర్వశ్వమంతా అరచేతిలో వైకుంఠం అయిపోయింది. మొబైల్స్ సరిగ్గా అవసరానికి తగినట్లుగా ఉపయోగించుకోవడం తెలియల్నేగాని దాని ద్వారా విజ్ఞానానికి సంబంధించి ఎంతైనా నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో మా కళాశాల విద్యార్థుల్ని ఖచ్చితంగా అభినందించాల్సిందే . ఎందుకంటే ఈ తొలకరి కృషి అంతా వారిదే. ఈ ఆగస్ట్ మాసంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కొన్ని సాహిత్య విషయాల్ని రాసి పంపించారు. వాటిని ఈ మాసంలో మాగజీన్ తీసుకురావటం జరిగింది.

వివిధ విశ్వ విద్యాలయాలలోని ,కళాశాలలలోని విద్యార్థులు అధ్యాపకులు పరిశోధకులు ఈ తలకరి ఈ మ్యాగజైన్ కోసం తమ విలువైన రచనల్ని పంపి దీన్ని ఇంకా బలోపేతం చేయాల్సిందిగా అభ్యర్థిస్తూ

-

ఇట్లు సంపాదక వర్గం

డా. గుండ్లూరు వెంకట రమణ

డా .యస్. గోపాలయ్య

# తెలుగు భాష గొప్పతనం

P.లక్ష్మి సిరి1 st B.S.C. (M.P.C.S)
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం

“**దేశభాషలందు తెలుగు లెస్స**” అన్నారు శ్రీకృష్ణదేవరాయలు.

తెలుగు భాష సంస్కృతం నుండి ఆవిర్భవించింది. అందులో ఎందరో కవులు,రచయితలు, గ్రంథకర్తలు చాలా చాలా రచనలు చేశారు.పర భాషలును గౌరవించడమే తెలుగు భాష, తెలుగు వారి గొప్పతనం. ప్రపంచపు తెలుగు మహాసభలు అమెరికాలోనూ ,పశ్చిమ ఆసియాలోనూ , ఆంధ్ర తెలంగాణలోనూ ప్రతి సంవత్సరం జరుగుతాయి.తెలుగు భాష గొప్పతనం తెలియాలంటే తెలుగులో సంభాషించాలి. గొప్పవాళ్లు రాసిన రచనలు ,పద్యాలు,గద్యాలు,గేయాలు, కథలు, కవితలు, పల్లె గీతాలు, కూని రాగాలు ,ఇంకా హాస్య రచనలు, విప్లవ రచనలు, విప్లవ గీతాలు చదవాలి. ఎన్నిటిలోనూ వారు చేసే భావ ప్రకటన, కొత్త కొత్త పదాలు ,ప్రాసలు,సంగీతాలంకారాలు, జ్ఞానం, చరిత్ర తెలుస్తాయి.

మన పట్టణాలు ,పల్లెలు, అక్కడ ఉండే ప్రజలు విహారయోగ్యమైన ప్రదేశాలు, యాత్రికుల అనుభవాలు,కట్టడాలు,సెలయేర్లు, అడవులు ,వణ్య ప్రదేశాలు ,గుడులు గోపురాలు , ఇంకా నదులు,పుణ్యక్షేత్రాలు, ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి. కానీ మనం అన్ని చూడలేము. వాటిని గూర్చి మనం తెలుసుకొని ఇంకొకరికి ఆ విషయాలను చెప్పాలి .మన భాష గొప్పతనం మనం అర్థం చేసుకొని తరువాత అది తెలియని వారికి చెప్పాలి.

త్యాగరాజకృతుల, అన్నమయ్య కీర్తనలు కోట్లాది మంది నోళ్ళలో ఎప్పుడు నానుతూనే ఉంటాయి. క్రీస్తుపూర్వం 300 సంవత్సరంలోనే భట్టిప్రోలు కవి తన రచనలు చేశాడు .చాళుక్యుల కాలంలో, ఇక్ష్వాకుల కాలంలో తెలుగు ఎంతో అభివృద్ధి చెందింది.జక్కన్న,గొన బుద్ధారెడ్డి (రామాయణం),గౌరన కవులు భక్తి రచనలు చేశారు.శ్రీనాధునికావ్యాలు అతి సుందరమైనవి అత్యంత ఆహ్లాదమైనవి.చిన్నయ సూరి తెలుగువ్యాకరణాన్ని రాశాడు.

ఆధునిక కవులలో,రచయితులలో, విశ్వనాథ సత్యనారాయణ , గురజాడఅప్పారావు, నండూరి సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి ,మహాకవి శ్రీ శ్రీ, సి. నారాయణరెడ్డి ,ఎంతో గొప్ప వాళ్ళు. సామాజిక సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్నో కవితలు,వ్యాసాలు, గేయాలు రాశారు. తెలుగు భాష దక్షిణ భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలోని ప్రజల లోకవాక్కు. ఇది చాలా తీయనిది.

తెలుగుని “**ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్**”అని ప్రాశ్చాత్యులు కొనియాడారు. తెలుగు వ్యాకరణం చాలా సులభం. సంస్కృతంలో ఉన్న వైభవం తెలుగులో కూడా ఉంది. తెలుగుని తొమ్మిది కోట్ల తెలుగువాళ్లు ,మరి ప్రపంచంలో నలుమూలల వ్యాపించి ఉన్న లక్షలమంది తెలుగు వాళ్ళు మాట్లాడతారు. భారతదేశం అతి ముఖ్యమైన భాషలుగా గుర్తించిన 6 భాషల్లో తెలుగు ఒకటి.ఇంత గొప్పభాష **తెలుగు భాష దినోత్సవం ఆగస్టు29 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం** జరుపుతుంది. తెలుగు భాషలోని మాధుర్యం అంతా ఇంతా కాదు. ఉగ్గుపాలనుండి ఒక బిడ్డకి తల్లి పాట పాడేందుకు వీలైన భాష .తెలుగు భాషలోని స్పష్టత ,నేర్పు ,భావం, కూర్పు చాలా అందంగా ఉంటాయి. ప్రతి భాషకు తనదైన ప్రత్యేకత, మాధుర్యం ఉంటాయి.

# మాతృభాష మాధుర్యంలోని గొప్పతనం

T. నాగేశ్వరి, 1st బియస్సీ (BZC)
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం

తెలుగు భాష అంటే మాతృభాషలో సమానం అంటే మన అమ్మ మనకు నేర్పిన భాష కాబట్టి మాతృభాష అమ్మతో సమానం. మనం తల్లిని ఎంత గౌరవిస్తాము. మన మాతృభాషని కూడా అంతే గౌరవించాలి. అది తెలుగు కావచ్చు ఆంగ్లం కావచ్చు. ఎవరి భాష వారికి అది గొప్పది. మనం తెలుగు భాష తక్కువ అని అనుకోకూడదు అందులో ఎందరో కవులు రచయితలు గ్రంథకర్తలు చాలా చాలా రచనలు చేశారు పరభాషల గౌరవించడమే తెలుగు భాష తెలుగు వారి గొప్పతనం. ప్రపంచ తెలుగు మహాసభలు అమెరికాలోనూ పశ్చిమ ఆసియా లోని ఆంధ్ర తెలంగాణ లోనూ ప్రతి సంవత్సరం జరుగుతాయి . అమెరికా తెలుగువారి ఇంకా తెలుగుని గౌరవిస్తున్నారంటే దాని అర్థం చాలా గొప్పదనం ఉందని.

తెలుగు భాషగొప్పదనం అందరికీ తెలియాలి అంటే నలుగురితో మాట్లాడుకోవాలిగొప్ప వాళ్ళు రాసిన రచనలు పద్యాలు పద్యాలు గేయాలు కథలు కవితలు పల్లె గీతాలు కూనిరాగాలుఇంకా హాస్య రచనలు విప్లవం రచనలు పదాలు ప్రాసలు సంగీత అలంకారాలు జ్ఞానం చరిత్ర తెలుస్తాయి.

మన పట్టణాలు పల్లెల్లో అక్కడ ఉండే ప్రజలు విహార యోగ్యమైన ప్రదేశాలు యాత్రికుల అనుభవాలు కట్టడలుసెలయేళ్లు అడవులు వన్యప్రాణి దేశాలు గుడులు గోపురాలు ఇంకా నదులు పుణ్యక్షేత్రాలు ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి కానీ మనం అన్నీ చూడలేము వాటిని గురించి మనం తెలుసుకొని ఇంకొకరికి ఆ విషయాలను గూర్చి చెప్పాలి మన భాష గొప్పతనం ముందుగా మనం అర్థం చేసుకొని తర్వాత ఆ విషయం తెలియని వారికి చెప్పాలి.

మన భాషలో ఎన్నో గొప్పబక్రీద్ గీతాలు మహాభారతం రామాయణం భాగవతం దశావతారాలు ఇలా ఎన్నో ఉన్నాయి మనం ఈ కాలంలో చదవకుండా పాశ్చాత్య సంస్కృతి పైనే ఎక్కువ మక్కువ చూపడం న్యాయం కాదు అది ద్రోహం చేయడమే.భారతదేశంలో ఎన్నో భాషలు ఉన్నాయి. ఎవరి భాష వారు నేర్చుకుని అందులో ఉన్న స్థితిని ఆస్వాదించగలిగే వారు తప్పకుండా మాతృభాషకు అభిమానులు ఉన్నారు ఈ లోకంలో పిల్లలు మాతృ భాషను కించపరిచే రాదు ఇంగ్లీషు హిందీ & ఇతర భాషలు నేర్చుకోవాలి. కానీ తెలుగు భాషను గౌరవించాలి.

తెలుగు భాష దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్లో తెలంగాణలో ప్రజలలోక వాక్కుఇది చాలా తీయనిది తెలుగుని ఇటాలియన్ ఆఫ్ ది బెస్ట్ అని పాశ్చాత్యుల కొనియాడారు. తెలుగు వ్యాకరణం చాలా సులభం. సంస్కృతంలో ఉన్న వైభవం తెలుగులో కూడా ఉంది. తెలుగుని 9కోట్ల తెలుగు వాళ్ళ మరియు ప్రపంచంలోనలుమూలలా వ్యాపించి ఉన్న లక్షల మంది తెలుగు వాళ్లు మాట్లాడుతారు. భారతదేశంలో అతి ముఖ్యమైన భాషలు గా గుర్తించిన ఆరు భాషలలో తెలుగు ఒకటి.అచ్చులు సంపూర్ణంగా తెలుగులో మనం పలుకుతాం. దేశభాషలందు తెలుగు లెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు

కాబట్టి తెలుగు ని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు ఇప్పుడు గుర్తు పెట్టుకోవాలి. ఇంత గొప్ప భాష తెలుగు భాషాదినోత్సవం ఆగస్టు 29 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుపుతుంది.

# ఎడారిలో నీటి ఊట – తెలుగు

వై హారిక.,I B.Sc MPCS ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం

అమ్మచేతి ముద్దులా
నాన్ననడిపించేనడకలా
నాజీవితపువెలుగులా
నన్నునడిపించేనావలా
ఉన్నదేనబాషతెలుగులా
ఎడారికి ఆనందాన్నిచ్చేది వర్షం
పౌర్ణమి రావాలంటే ఆగాలి పక్షం
అనాధలుకు కడుపు నింపేది బిక్షం
నాలో తెలుగు నింపింది హర్షం
నా భావాలు పొరుగు వారికి చెప్పాలన్నా
పొరుగువారి బాధ అర్ధం చేసుకోవాలన్నా
నా జీవితాన్ని సరైన మార్గంలో నడపాలన్నా
మిన్న అయినది ఏముంది నీకన్నా
గ్రామంనుండి మొదలైనావే
ప్రమాణికబాషగా మారవే
వ్యవహారిక బాష నంసంతరించుకున్నావే
మండలికాలు ఎన్ని ఉన్నా నేను ఒకటే అన్నావే
మనిషి అభివృద్ధి చెండడానికి ఆదర్శంగా నిలిచావే
అమావాస్యలో పౌర్ణమినాటి చంద్రునివలె
ఎడారిలో నీటి ఊటవలె
అభిమన్యునికి పద్మవ్యూహంలో రహదారివలె
నా జీవితపు కటిక చీకట్లలో సూర్యునిరశ్మివలే
నాకు దారి చూపించిందే నా తెలుగు
పాండవులలో ధర్మరాజు నచ్చినట్లు
కౌరవులలో కర్ణుడు నచ్చినట్లు
రామాయణం అన్నిపాత్రల్ల రాముడునచ్చినట్లు
అన్ని భాషల్లో నాకునచ్చినభాషగాఉన్నావే తెలుగు

## తేట నీటి వాగు - తెలుగు భాష

–కుడిపూడి రేణుక, I BA , ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం

సముద్రం లాంటిది ఆంగ్ల భాష
నీరు వాగు వంటి తెలుగు భాష
పచ్చని మొక్కలు ఆంగ్ల భాష అయితే
ఆ మొక్కలు ఇచ్చే ఆక్సిజన్ తెలుగు భాష
మొక్కని పెంచడం వారు ఉంటారు కానీ
ఆక్సిజన్ పీల్చుకొని వారు ఈ లోకంలో ఎవరూ ఉండరు
బ్రతకటానికి కథలు కావాలి
నిద్రపోవడానికి రాత్రి కావాలి
మాట్లాడడానికి తెలుగు భాష కావాలి
పగలు కి కావాలి సూర్యుడు
రాత్రికి కావాలి చంద్రుడు
ప్రతి మనిషికి కావాలి తెలుగు భాష
నీ ప్రాణానికి ఊపిరిపోసింది అమ్మాయి అయితే
నీ భాష ఊపిరిపోసింది తెలుగు భాష
చంద్రుడు ఆంగ్ల భాష అయితే
నక్షత్రాలు తెలుగు భాష
ఆకాశం లాంటి ఆంగ్ల భాష
భూమి లాంటి తెలుగు భాష
ఎప్పటికీ కలవవు
భూమి ఆకాశం కలవడం
ఈ చరిత్రలోనే లేదు

## ఆప్యాయతను నేర్పిన అమ్మ భాష-తెలుగు

వై. కృష్ణకుమారి I B Sc(MPC) ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గణపవరం.

అమ్మ అన్న నీ తొలి పలుకు మొదలు
అందనంత ఎత్తుకు ఎదిగినా సరే
అంతులేని ప్రోత్సాహాన్నిచ్చిన నాన్న మాటలు మొదలు
ఆపదలో చేయూతనిచ్చిన నీ స్నేహితుల అవుదార్యంలో
అవ్వ చెప్పిన మొదటి కథలు మొదలు
అలసట నుంచి నువ్వు నిద్ర పోయినా

ఆ తరుణం అయిన వాళ్ల ఆప్యాయత పలకరింపు
మొదలు అందరితో ఊసులు పంచుకున్న ప్రతి సారి
అడిగిన నిన్ను బుజ్జగించే ఆత్మీయ పంచిన తోబుట్టువులాలాలింపులో
అంతకు అంతకు మించిన పోతున్న నీ అల్లరిని ఆపడానికి
అందరూ నటించిన కోపంలో
నిన్ను ప్రేమగా పలకరించింది అమ్మ భాషరా
అన్య భాషా మైకంలో అమ్మ భాషను దూరం చేయకురా

## వృద్ధాప్యం

యాకూబ్ )1.9.2022)

కొన్నాళ్ల తర్వాత
ఇద్దరే మిగులుతారు.
ఆ తర్వాత ఒక్కరు.
ఖాళీ ఇంట్లో తొలినాటి జ్ఞాపకాలు
వచ్చి కూచుంటాయి.
ఒక్కరు ఇద్దరైన ఘట్టం,
ఒక్కొక్కరుగా వచ్చిన పిల్లలు,
పెద్దయ్యాకఒక్కొక్కరుగా వెళ్లిపోయిన రోజులు,
కొన్నాళ్లకు ఇద్దరు మాత్రమే మిగిలిన రోజులు
జ్ఞాపకాలు ఎంత వెంట ఉన్నా
ఒంటరిగా మిగిలిన కాలాన్ని
పట్టి పట్టి వేధిస్తాయి.
ఎంత వద్దనుకున్నా ఏదో ఒక సన్నివేశం,
ఏదో ఒక మాట, ఒక వాగ్వాదం
లోపల కెరలుతుంది.
అంతా కనుమరుగై, అందరూ దూరమై
ఒంటరిగా మిగిలి
బతికినా
బతకడంకాని బతుకు.
ఖాళీ ఖాళీగా గదులు
ఖాళీ మనసు
ఖాళీ కలలు.

## *నేస్తమా*

– డా.మహేందర్ కట్కూరి

నిష్కల్మష
పసితనంలో
సరదా ఆటలో
ధైర్యమిచ్చిన
దోస్తు కాలి గోటికిసమానమైతలేదు
ఏసీ కార్లో ని
ఎంజాయ్ దోస్తని..
★అయ్యో...!!!!!!★
మనసుని
★మైక్రోస్కోప్★ చేసిచూసినా...
మాలిన్యం లేని దోస్తు
కానొస్తలేదాయే...
ఊహ ఊహకో దోస్తు.
ఊరి ఊరికో దోస్తు.
సీక్రెట్ షేరింగ్ కో దోస్తు.
సిన్సియారిటికో దోస్తు.
పర్సనల్ దోస్తు.
పబ్లిక్ దోస్తు.

పబ్లిసిటీకో దోస్తు.
మస్తుగ తాగెదానికో దోస్తు.
మత్తుల ముంచి మర్మం గుంజెటోడో దోస్తు.
మోసం జేసెటోడో దోస్తు.
మోసగించడానికో దోస్తు.
నమ్మించెటోడో దోస్తు.
నమ్మక ద్రోహం జేసెటోడో దోస్తు .
ఉద్యోగం కాడోక దోస్తు.
ఊదురుమాటలకో దోస్తు. అప్పు కో దోస్తు.
అవసరం లేకున్నా...
పనికి వస్తాడేమో అనే..
★ఓ స్టెప్నీ దోస్తు★
★అయ్యో ...★
గీ మాద్రన్ఫ్రెండ్షిప్పల్లంగుండా
మనస్సు ను ఆలింగనం
చేసుకున్నదోస్తొక్కడుదొరక్కపాయె .
గీ ముచ్చట చెప్తే...
నేను ఓ రకం దోస్తునైతి.
మస్తు మంది దోస్తులుంద్రు.
కానీ ...దోస్తాని స్థాన ఇలువనేకరువైంది.
ఇక్కడ ...దోస్తానం అవసరానికి,
సెల్ఫ్ డబ్బా బజనకుహడావిడగా
ఇస్త్రీజేస్తే..డబ్బు పెట్టే వేడికి
సోపతి గాని గుండెఅంగి కాలిపోయింది .
★అయ్యో.★
ఫేస్బుక్వాట్సప్ కొటేషన్లతో మెమొరీ నిండింది .
కానీ... దోస్త్ అన్న ఫీలింగ్ అసంతృప్తి సముద్రమైంది.
★చేతి కేసిన దోస్తని రంగుల తాళ్లు★
★మనసు నోటికి గట్టినతాయెత్తులైనై★
ఓ సోపతయ్యా ఫ్రెండ్షిప్ డే ని
దోస్తానానికి ★దినం★ చేయకండి.
గిసోంటిఫ్రెండ్షిప్స్ కాదు గాని
★ఊహ లోతుల్లో ఉల్లాస ప్రేమ తేమకు పరవశించి★
★ఊపిరున్నంత కాలం మిత్రుడై మిత్రమా.★
అంటూ పలకరించగానే
గతకాల జ్ఞాపకాలు నెమరు వేసుకొని
చిరునవ్వు పువ్వు విరబూయంగా నేస్తమై
పరిమలిచే స్నేహితులకై
ఎన్నేయేండ్లైనా..మారని స్నేహితులు
మంచిని పెకలించు కచ్చిన
★నా మనస్సు.★

## *మన్ను భక్తి*

–డా.మహేందర్ కట్కూరి

మానవ హితమైన భూమి
మారణహోమ స్వాగతమైందేమి!?
మనిషి జీవిత మిక్కడ మొలకెత్తని విత్తనం
బతుకు కూడైన రైతుకులేని భూమి
రాజ్య బోగానికెందుకు!
మెతుకు వేటకై మారణాయుధాలెందుకు!?
కడుపు కొట్టే కంపెనీలు నాటి
చూరగొన్న స్నేహితాక్షర
పుస్తకంలోఅక్షరాల నాటేసిన నేస్తమా
నీకై నా ఎదురుచూపు
భారతసీమ సుసంపన్నతకై యజ్ఞమెందుకు! ?
ధాత్రిని నమ్మిన దాతృత్వ నోర్లు నెర్రెలు బారిన గూలైతుంటే!!
మన్ను అమ్మిన కర్కషత్వ దార్లు పచ్చనోట్ల పంటల్లో మిద్దెలేలా!?
భౌతిక భౌగోళికతకు
నీతి నైతికతలు దహనమెందుకు!?
చెరబట్టి నేలనాధీన స్వాధిన పరిచేందుకేనా !?
అవనిపై స్వాతంత్ర్య గాలి ఊగనపుడు
అహంమత్తు ముఖానికి దేశభక్తి తిలకం

సహజ సంపదల దోపిడే లక్ష్యంగా
సదరు మనుషుల నాశనం ధ్యేయంగా
మన్నుపై పారిన నెత్తుటి ధారల్లో కొట్టుకొచ్చిన జనని
శవమే సాక్ష్యం సంస్థానాలను లొంగదీసుకొని
సామంత వింతరాజ్యాలనుమందజేసి పరిపాలనకు
పునాదుల్లేసుకొనిబదలాయింపును
స్వాతంత్ర్యంగా మార్చుకున్న అధికారమా ..!!
నీ తలంపును మట్టిపాదంతో తన్నినట్లైతదిప్పుడు
దాస్య బానిస సంకెళ్ళుతెంచినా..
విభజన వివాదనినాదాలతో
దేశభక్తిని తెగతెంపి
వ్యక్తిభుక్తి కోసం సర్వశక్తులను బంధించి
నిర్బంధ నిర్జీవ జీవస్పందనలుగ మార్చి
నిర్లజ్జతో నిస్సిగ్గుగా అధికార దాహానికి
దేశభక్తిముసుగేసి
అమూర్త భావన
ఆకారానికి గర్వంరుద్దుతున్నరు
మతాన్ని ఎరవేసి
అసలు ముఖాన్ని దాచేసి
జాతి చరిత్రను కాటేసి
మనుషులను బలిజేసిన
పూల ఎజెండాలకు మూడురంగుల జెండా
రెపరెపల కదలికైంది

## గబ్బిలమును గిజిగాడిని రంగరించి

డా. టి. అక్కిరాజు IQAC కోఆర్డినేటర్,
GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

గబ్బిలమును కదిలించి
పిరదౌసిని పలికించి
స్మశాన స్థలి వేదాన్ని
విను వీధుల చాటించి
ఖండకావ్య రచనలతో
ఖండాంతర ఖ్యాతి నొంది
గిజిగాడిని పరికించి
కొత్తలోక మనిపించి
వినుకొండలో జన్మించి
విష సంస్కృతినెదిరించి
విశ్వనరుడిగా ఎదిగి
కావ్య శిఖరమెక్కి
వడగాల్పులు జీవితమై
వెన్నెల నా కవితంటూ
ఛీత్కారపు వేదికపై
సత్కారము పొంది
క్రీస్తు చరిత్ర రాసి
తెలుగు ఖ్యాతి తెలిపి
సమసమాజ నిర్మాణం రచనల్లో చూపి
సంఘంలో వివక్షతను
సంహరించ పూనిన
కవి కోకిల నవయుగ కవిచక్రవర్తి
కళాప్రపూర్ణ కవిసామ్రాట్
కవితా విశారద కవిదిగ్గజ
మహాకవి గుర్రం జాషువా గారి
**51వ వర్థంతి సందర్భంగా వారికి ఘన నివాళి**

## రెండు సాహితీ పర్వత శిఖరాలు - సినారె రావిశాస్త్రి

సేకరణ : డా.జి.వెంకట రమణ, తెలుగు శాఖాధ్యక్షులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా అంధ్ర ప్రదేశ్

సినారె జయంతి & రావిశాస్త్రి జయంతి.... రెండు సాహితీ పర్వత శిఖరాలు పక్క పక్కన నిలబడితే ఎలా ఉంటుందో సినారె,రావిశాస్త్రి ల చిత్ర పటాలను చూస్తే అలాంటి అనుభూతి కలగక మానదు. మహనీయులు, మహానుభావులు. విశ్వంభర తో జ్ఞాన పీఠమెక్కిన అక్షర సమరయోధులు, ప్రతి జన్మ దినానికి ఒక్కో పుస్తకాన్ని కన్నటువంటి సాహితీ ప్రణయ మూర్తి సినారె. చదవాలి..ముఖ్యంగా నేటి యువతరం... సాహితీ పరిమళాన్ని పూసుకోవాలి...కొంత అప్పుడప్పుడు అక్షర గంధాన్ని రాసుకుంటూ ఉండాలి....నెత్తిన పుస్తక జ్ఞానాన్ని పోసుకుంటూ ఉండాలి .

### సింగిరెడ్డి నారాయణరెడ్డి

(**సి.నా.రె.** గా పేరొందిన **సింగిరెడ్డి నారాయణరెడ్డి** (జూలై 29, 1931 – జూన్ 12, 2017) తెలుగు కవి, సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు గాను అతనికి 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా పనిచేసాడు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.

బాల్యం – విద్యాభ్యాసం

సి.నారాయణరెడ్డి 1931, జూలై 29 (అనగా ప్రజోత్పత్తి సంవత్సరం నిజ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజు) న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామం హనుమాజీపేట్లో జన్మించాడు. తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణ రెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధిబడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల వైపు ఆకర్షితుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించాడు. అప్పట్లో తెలుగు ఒక ఐచ్ఛికాంశంగానే ఉండేది. హైదరాబాదు లోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ. కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందాడు. విద్యార్థిగా శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో అనేక గ్రంథాలు చదివాడు.

**సినారేది బాల్య వివాహం.** భార్య పేరు సుశీల. నలుగురు కుమార్తెలు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి. భార్య మరణానంతరం ఆమె పేరు మీద ఔత్సాహిక మహిళా సాహితీకారులకు ఏటా అవార్డులు అందించాడు సినారె.

**ఉద్యోగం – రచనా ప్రస్థానం** : ఆరంభంలో సికింద్రాబాదు లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరి, అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా పని చేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందాడు. విశ్వనాథ సత్యనారాయణ తరువాత జ్ఞానపీఠ పురస్కారం పొందిన తెలుగు సాహితీకారుడు అతనే. విశ్వంభర కావ్యానికి ఈ అవార్డు లభించింది.

అతను కవి అయినప్పటికీ ఆ కాలం నుంచి పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్రా కథనాలు, సంగీత నృత్య రూపకాలు, ముక్తక కావ్యాలు, బుర్ర కథలు, గజళ్ళు, వ్యాసాలు, విమర్శన గ్రంథాలు, అనువాదాలు మొదలైనవి వెలువడ్డాయి. కళాశాల విద్యార్థిగా *శోభ* పత్రికకు సంపాదకత్వం వహించారు. రోచిస్, సింహేంద్ర పేరుతో కవితలు రచించేవాడు. సినారె కవిత తొలిసారి జనశక్తి పత్రికలో అచ్చయింది. విద్యార్థి దశలోనే *ప్రహ్లాద చరిత్ర*, *సీతాపహరణం* వంటి పద్య నాటికలు, *భలే శిష్యులు* తదితర సాంఘిక నాటకాలు రచించాడు. 1953 లో *నవ్వని పువ్వు* సంగీత నృత్య నాటిక ప్రచురితమైంది. రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. అతను పరిశోధన గ్రంథం *ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు, ప్రయోగములు* అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరు పొందింది. సినారె గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రెంచ్, సంస్కృతం, హిందీ, మలయాళం, ఉర్దూ, కన్నడం మొదలైనభాషల్లోకి అనువాదమయ్యాయి.

స్వయంగా హిందీ, ఉర్దూ భాషల్లోకవితలల్లారు. అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్స్, రష్యా, జపాన్, కెనడా, ఇటలీ , డెన్మార్క్,**థాయ్**ల్యాండ్, సింగపూర్, మలేషియా, మారిషస్, యుగోస్లోవియా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలను సందర్శించారు. 1990 లో యుగోస్లేవియా లోని స్రూగాలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొన్నాడు.

రచనారంగమే కాక అతను తెలుగు సాహిత్య పత్రికగా స్రవంతి సాహిత్య మాసపత్రికను నిర్వహించారు. వేమూరి ఆంజనేయశర్మ, చిర్రావూరి సుబ్రహ్మణ్యంతో పాటుగా సినారె పత్రికకు ప్రధాన సంపాదకత్వం వహించారు.

**పురస్కారా లు**

1. సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురష్కారం
2. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురష్కారం
3. కేంద్ర సాహిత్య అకాడెమీ పురష్కారం
4. భారతీయా భాషా పరిషత్ పురస్కారం
5. రాజలక్ష్మీ పురష్కారం
6. సోవియట్ –నెహ్రూ పురష్కారం
7. అసాన్ పురష్కారం
8. పద్మశ్రీ పురష్కారం
9. పద్మభూషణ్ పురష్కారం
10. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యము డాక్టరేటు డిగ్రీ
11. ఉత్తమ పాటల రచయిత – ఇదిగో రాయలసీమ గడ్డ, సీతయ్య చిత్రానికి నంది పురస్కారం
12. 2011లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం
13. డా. బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కారం – 2 లక్షల నగదు, ప్రశంస పత్రం (బోయి భీమన్న సాహిత్య పీఠం,తెలుగు విశ్వవిద్యాలయం, 19.09.2014)

ఆంధ్ర, కాకతీయ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మీరట్, నాగార్జున విశ్వ విద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేశాయి.

**పదవులు**

విద్యారంగంలోనూ, పాలనా పరంగా ఎన్నో పదవులు నిర్వహించాడు.

1. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు (1981)
2. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు (1985)
3. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు (1989)
4. ఆంధ్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారు (1992)
5. రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షుడిగా ఏడేళ్ళు

భారత రాష్ట్రపతి అతన్ని 1997 లో రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేశారు. ఆరేళ్ళపాటు సభలో అయన ప్రసంగాలు, చర్చలు, ప్రస్తావనలు అందరి మన్ననలనూ అందుకున్నాయి. 1993 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడిగా విలక్షణ కార్యక్రమాలు రూపొందించి తెలుగు భాషా సాహిత్య, సాంస్కృతిక అభ్యుదయానికి తోడ్పడ్డారు.

**రచనలు**

- విశ్వంభర
- మనిషి – చిలక
- ముఖాముఖి
- భూగోళమంత మనిషి
- దృక్పథం
- కలం సాక్షిగా
- కలిసి నడిచే కలం
- కర్పూర వసంతరాయలు
- మట్టి మనిషి ఆకాశం
- మంటలూ – మానవుడూ – కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1973)
- తేజస్సు నా తపస్సు
- నాగార్జున సాగరం
- విశ్వనాథ నాయకుడు
- కొనగోటి మీద జీవితం
- రెక్కల సంతకాలు
- వ్యక్తిత్వం

**వ్యాసాలు:**

- పరిణత వాణి

**గేయనాటికలు:** అజంతా సుందరి : 1955లో సినారె ఈ సంగీత రూపకాన్ని రచించారు. 1953లో తన తొలిరచనగా నవ్వని పువ్వు అన్న సంగీత ప్రధానమైన రూపకాన్ని వెలువరించాకా వెనువెంటనే రచించిన రూపకాల్లో ఇదీ ఒకటి. ప్రఖ్యాత అజంతా శిల్పాలను చెక్కే కాలంలో శిల్పుల జీవితాన్ని ఆధారం చేసుకుని రచించిన సంగీత రూపకం.[5]

- వెన్నెలవాడ

**డా॥సి.నారాయణరెడ్డి రచనలు :–**

1. నవ్వనిపువ్వు.(గేయనాటికలు)
2. జలపాతం(పద్య గేయ సంపుటి)
3. విశ్వగీతి (దీర్ఘగీతం)
4. అజంతాసుందరి (గేయనాటికలు)
5. స్వప్నభంగం (గేయకావ్యం)
6. నారాయణరెడ్డి గేయాలు (కవితాసంపుటి)

7. నాగార్జునసాగరం (గేయకావ్యం)
8. వెన్నెలవాడ (గేయనాటికలు)
9. కర్పూర వసంతరాయలు (గేయకావ్యం)
10. రామప్ప (రేడియో రూపకం)
11. విశ్వనాథనాయకుడు (గేయకావ్యం)
12. దివ్వెలమువ్వలు (కవితాసంపుటి)
13. సమదర్శనం (గేయసూక్తులు)
14. ఋతుచక్రం (గేయకావ్యం)
15. వ్యాసవాహిని (సాహిత్యవ్యాసాలు)
16. అక్షరాలగవాక్షాలు (కవితాసంపుటి)
17. జాతిరత్నం (గేయకావ్యం)
18. ఆధునికాంధ్రకవిత్వము-సంప్రదాయములు ప్రయోగములు (పరిశోధన గ్రంథం ph.d)
19. మధ్యతరగతి మందహాసం (వచనకవితా సంపుటి)
20. గాంధీయం (గేయసూక్తులు)
21. మరోహరివిల్లు (కవితా సంపుటి)
22. మంటలూ-మానవుడూ (వచనకవితా సంపుటి)
23. ముఖాముఖి (వచనకవితా సంపుటి)
24. మనిషి-చిలక (వచనకవితా సంపుటి)
25. ఉదయం నా హృదయం (వచనకవితా సంపుటి)
26. మందారమకరందాలు (వ్యాఖ్యానం)
27. మార్పు నా తీర్పు (కవితాసంపుటి)
28. తేజస్సు నా తపస్సు (కవితా సంపుటి)
29. తరతరాల తెలుగు వెలుగు (నృత్యగేయరూపకం)
30. ఇంటి పేరు చైతన్యం (కవితా సంపుటి)
31. పగలే వెన్నెల (సినీగీతాల సంకలనం)
32. భూమిక (కావ్యం)
33. మధనం (కావ్యం)
34. నారాయణరెడ్డి నాటికలు
35. ముత్యాల కోకిల (సరోజినీనాయుడు ఆంగ్లకవితలకు అనువాదం)
36. మృత్యువు నుంచి(సుదీర్ఘకవిత-మరికొన్ని కవితలు)
37. మా ఊరుమాట్లాడింది (వ్యాసాల,పాటల సంపుటి)
38. సోవియట్రష్యాల పదిరోజులు (యాత్రాచరిత్ర)
39. విశ్వంభర (వచనకవితలో సమగ్ర కావ్యం)
40. సమీక్షణం (వ్యాససంకలనం)
41. అమరవీరుడు భగత్ సింగ్ (బుర్రకథ)
42. రెక్కలు (కవితా సంపుటి)
43. నడక నా తల్లి (కవితా సంపుటి)
44. కాలం అంచుమీద (కవితా సంపుటి)
45. కవిత నా చిరునామా (కవితా సంపుటి)
46. ఆరోహణ(కవితా సంపుటి )
47. దృక్పథం (కవితా సంపుటి)
48. 48)భూగోళమంత మనిషిబొమ్మ(కవితా సంపుటి)
49. గదిలో సముద్రం (గజళ్లు ,వచనకవితలు)
50. తెలుగు గజళ్లు
51. పాశ్చాత్య దేశాల్ల్ యభై రోజులు (యాత్రా చరిత్ర)
52. వ్యక్తిత్వం (కవితా సంపుటి)
53. సినారె గజళ్లు
54. మట్టి మనిషి ఆకాశం (కావ్యం)
55. తెలుగు కవిత లయాత్మకత (పరిశోధన గ్రంథం)
56. సప్తతి ఒక లిప్తగా (కవితా సంపుటి)
57. రెక్కల సంతకాలు (కవితా సంపుటి)
58. కొనగోటి మీద జీవితం (కవితా సంపుటి)
59. మనిషిగా ప్రవహించాలని(కవితా సంపుటి)
60. జ్వాలగా జీవించాలని
61. నా చూపు రేపటి వైపు
62. ఏవీ ఆ జీవనిధులు
63. కలిసి నడిచే కాలం
64. సమూహం వైపు
65. లేత కిరణాలు
66. వచనకవిత (సినీకవి మనస్ నివాళి )
67. మూవింగ్ స్పిరిట్ (ఆంగ్ల కవితలు)

68. విశ్వం నాలో ఉన్నపుడు
69. సినారె గీతాలు
70. సినారె గేయనాటికలు
71. దట్స్ వాట్ ఐ సెడ్ (ఆంగ్ల కవితలు)
72. కలం సాక్షిగా (ద్విపదులు)
73. తేనె పాటలు (లలితగీతాలు)
74. ప్రపంచ పదులు
75. మీరాబాయి (మీరాపదాలకు తెలుగు అనువాదం)
76. ముచ్చటగా మూడువరాలు
77. పాటలో ఏముంది నా మాటలో ఏముంది–1(స్వీయసినీగీత చరిత్ర)
78. పాటలో ఏముంది నా మాటలో ఏముంది–2
79. నింగికెగిరిన చెట్లు (కవితాసంపుటి)
80. జాతికి ఊపిరి స్వాతంత్ర్యం
81. శిఖరాలు లోయలు (అనువాద కవితలు)
82. దూరాలను దూసుకొచ్చి (కవితా సంపుటి)
83. వాక్కుకు వయసు లేదు
84. క్షేత్రబంధం
85. అలలెత్తే అడుగులు
86. నా రణం మరణం పైనే!

పై రచనల్లో 60రచనలను"విశ్వంభర విజన్ పబ్లికేషన్స్"వారు 18 సంపుటాలుగావేశారు.మిగితా రచనలన్ని విడివిడిగా దొరుకుతున్నవి..

**పాటలు**

సి. నారాయణ రెడ్డి 1962 లో గులేబకావళి కథ లోని పాటద్వారా సినిమా రంగం లోకి అడుగు పెట్టారు. *నన్ను దోచుకుందువటే వెన్నెల దొరసానీ* అనే పాటతో పేరుపొందారు. తర్వాత చాలా సినిమాల్లో మూడు వేలకు పైగా పాటలు రాశాడు.

**డా..సి. నారాయణరెడ్డి గురించి ప్రముఖుల ప్రశంసలను చీకోలు సుందరయ్య ఇలా ఉదహరించాడు**

- చేరా – "ఇప్పటి కవుల్లో నారాయణరెడ్డిగారికున్నంత శబ్దస్ఫూర్తి ఉన్నవాళ్లు ఎక్కువ మంది లేరు. శబ్దస్ఫూర్తి అంటే శబ్ద సంపద ప్లస్ స్ఫూర్తి. అంతేకాదు. ఆ శబ్దాలను అతికే శక్తి మహాద్భుతమైనది. శబ్దాలకు రంగు, రుచి, వాసన కలిగించే ఆల్కెమీ ఏదో సినారె దగ్గర ఉండి ఉండాలి. అది అనిర్వాచ్యం. అది పరిశోధనకందదు.
- ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం – "విశ్వమానవ హృదంతరాళాల్లోని చైతన్య జలపాతాల సవ్వడినీ, విప్లవ జ్వాలల వేడినీ రంగరించి కవితా జగత్తులో మానవతా దృక్పథానికి మనోజ్ఞ రూపాన్ని దిద్దుతున్న శిల్పి సి.నారాయణరెడ్డి. పద్యం నుండి గేయానికి, గేయం నుండి వచనానికీ అభ్యుదయాన్ని సాధిస్తూ పట్టింది బంగారంగా, పలికింది కవిత్వంగా ప్రగతి సాధిస్తున్న కవిచంద్రులు రెడ్డిగారు. మనిషిలోని మమతను, బాధను, కన్నీటినీ, మున్నీటినీ, అంగారాన్నీ, శృంగారాన్నీ, వియోగాన్నీ, విప్లవాన్నీ కవితల్లో కీర్తించడం రెడ్డిగారి మతం"
- సాహితీ చరిత్ర రచయిత డాక్టర్ జి.నాగయ్య – "ప్రణయ కవిత్వమును, చారిత్రక గాథలను రచించి ప్రఖ్యాతులైన సి.నారాయణరెడ్డిగారు పద్యమును, గేయమును చక్కగా నడిపించగల దిట్టలు. ఛందోరహస్యము తెలిసిన నారాయణరెడ్డి ఆధునిక యుగధర్మమున కనుగుణముగా ప్రగతి మార్గములో పయనించి వచన కవిత్వమును నాజూకుగా నడిపించి ఆ ప్రక్రియకు వన్నె చేకూర్చారు. నారాయణరెడ్డి ఏదో ఒక 'ఇజము'నకు కట్టుబడక సమకాలిక సంఘటనలు తనను ప్రేరేపించినపుడు కవిగా స్పందించి చక్కని గేయాలు రచించి వాటిని సంపుటాల

కెక్కించాడు... నారాయణరెడ్డి కావ్యాలలో మధ్యతరగతివారి కష్టసుఖాలే ఎక్కువగా కనబడతాయి... *కులమతమ్ముల ఉక్కుదెక్కల, నలిగిపోయెదు మాలలంగని, అల్లనాడే కంటనీరిడినట్టి వెన్నెల మనసు నీయది* అని అతను గురజాడకు కైమోడ్పు ఘటించాడు. *ఆకలి వాకిట కేకలు పెట్టిన, ఆరని బాధల అంచులు ముట్టిన జ్వాలా శిశువుగా వీరు శ్రీశ్రీని అభినందించారు*

- వచన కవితా పితామహుడు కుందుర్తి ఆంజనేయులు – "నారాయణరెడ్డి తిలక్‌లాగా రెండంచుల పదును గల కత్తి. కవిత్వంలో అగ్ని చల్లగలరూ, అమృతం కురిపించగలడు"

## రావిశాస్త్రి (రాచకొండ విశ్వనాథశాస్త్రి)

**సేకరణ : డా.జి.వెంకట రమణ, తెలుగు శాఖాధ్యక్షులు**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్**

**రావిశాస్త్రి (రాచకొండ విశ్వనాథశాస్త్రి)** (1922 – 1993) వృత్తి రీత్యా న్యాయవాది, కథా రచయిత. ఆయన కథల్లో కూడా న్యాయవాదే . నేటి సమాజంలో నిత్యమూ పై తరగతులవారి అన్యాయాలకు, దౌర్జన్యాలకు గురై చిత్ర హింసలు పడుతున్న దీన, హీన ప్రజల తరపున తన ప్రతి రచనలోను వకాల్తా పుచ్చుకుని సాంఘిక (ఆర్థిక)న్యాయం కోసం "వాదించాడు".సమాజం అట్టడుగు పొరల్లో, అనుక్షణం భయపడుతూ జీవించే అథోజగత్సహొదరుల సమస్యలను, వాటివలన కలిగే దుఖాన్ని సూటిగా గుండెలకు నాటేలా చెప్పి పై జీవితం పట్ల పాఠకుల సానుభూతి"పిండ" గల ఏకైక ప్రతిభావంతుడు. శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ జిల్లాల మాండలికంలో, అట్టడుగు వర్గాల భాషలో, సొగసుగా, ప్రతిభావంతంగా, ప్రభావవంతంగా, పాఠకుల హృదయాలకు హత్తుకు పోయేలా పదునైన రచనలు చేశాడు.

రావి శాస్త్రి, నారాయణమూర్తి, సీతాలక్ష్మి దంపతులకు 1922, జూలై 30న శ్రీకాకుళంలో జన్మించాడు. ఈయన స్వస్థలము అనకాపల్లి దగ్గర తుమ్మపాల గ్రామం. ఈయన తండ్రి, న్యాయవాది తల్లి, సహితీకారిణి.

రావి శాస్త్రి ఆంధ్ర విశ్వవిద్యాలయము నుండి తత్వ శాస్త్రములో బీ.ఏ (ఆనర్స్) చదివి, మద్రాసు యూనివర్సిటీ నుండి 1946లో లా పట్టభద్రుడయ్యాడు. తన పితామహుడైన శ్రీరామమూర్తి వద్ద న్యాయ వృత్తి మెళుకువలు నేర్చుకొని 1950లో సొంత ప్రాక్టీసు పెట్టుకున్నాడు. ఆరంభములో కఠోర కాంగ్రేసువాది అయినా 1960లలో మార్క్సిష్టు సిద్ధాంతాలచే ప్రభావితుడయ్యాడు.

1947 ప్రాంతంలోలో న్యాయవాది వృత్తిని స్వీకరించాకనే శ్రీకాకుళం, విశాఖ జిల్లాల జన జీవితాన్ని విస్తృతంగా పరిశీలించసాగాడు. పట్టణ జీవితంలో వస్తున్న పెనుమార్పులను గమనించాడు. గురజాడ అప్పారావు, శ్రీపాదల తరువాత మాండలిక శైలిని ఆయనంత ఎక్కువగా వాడిన వారు లేరు. అమానుషత్వం పెరుగుతున్న సమాజంలో గిలగిలలాడే వారి ఆరాటాలను తన రచనలలో చిత్రించాడు. రావిశాస్త్రి కథా కథన పద్ధతి చాలా పదునైనది, కాపీ చేస్తే తప్ప అనితరసాధ్యం.

**రచనలు**

తెలుగు నవలా ప్రపంచంలో విజయవంతమైన, ప్రయోగాత్మక నవలల్లో రావిశాస్త్రి రచించిన *అల్పజీవి* మిక్కిలి ఎన్నదగినది. జేమస్ జాయిస్ "**చైతన్య స్రవంతి**" ధోరణిలో వచ్చిన మొదటి తెలుగు నవల ఇది. జేమస్ జాయిస్ రచనా పద్ధతిని మొదటిసారిగా తెలుగు కథలకు అన్వయించినది కూడా రావిశాస్త్రినే. ఇది ఆయన

మొట్టమొదటి నవల.ఈ నవలను ఆయన 1952లో రచించాడు. తరువాత *రాజు మహిషీ,రత్తాలు-రాంబాబు* అనే రెండు అసంపూర్ణ నవలల్ని రచించిచాడు.ఈయన జీవితచరమాంకంలో ఇల్లు అనే నవలను రచించాడు. అయితే ఈయన రచించిన నవలల్లోకెల్లా ఈ ***అల్పజీవి*** నవలనే ఉత్తమమైన నవలగా విమర్శకులు భావించారు.ఆయన నవలల్లోకెల్లా అత్యధిక ప్రజాదరణ పొందిన నవల కూడా ఇదే.

ఆంధ్రలో మద్యపాన నిషేధ చట్టం తెచ్చి పెట్టిన అనేక విపరిణామాలను చిత్రిస్తూ ఆయన అద్భుతంగా రాసిన *ఆరుసారా కథలు* తెలుగు కథా సాహిత్యంలో ఒక విప్లవాన్ని సృష్టించి అందరిని ఆలోచింపచేసాయి. అధికార గర్వానికి ధనమదం తోడైతే పై వర్గం వారు ఎటువంటి దుర్మార్గాలు చేయగలరో ఆయన *నిజం* నాటకంలో వ్యక్తం చేసాడు.

**రచనల జాబితా**

- కథాసాగరం (1955)
- ఆరుసారా కథలు (1961)
- రాచకొండ కథలు (1966)
- ఆరుసారో కథలు (1967)
- రాజు మహిషి (1968)
- కలకంఠి (1969)
- బానిస కథలు (1972)
- ఋక్కులు (1973)
- ఆరు చిత్రాలు (1974)
- రత్తాలు-రాంబాబు (1975)
- సొమ్ములు పోనాయండి
- గోవులొస్తున్నాయి జాగ్రత్త
- బంగారం
- ఇల్లు

**నాటకం / నాటికలు**

- నిజం నాటకం
- తిరస్కృతి నాటిక
- విషాదం నాటిక

1983లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు గౌరవ కళాప్రపూర్ణను ప్రకటిస్తే దానిని తిరస్కరించాడు. అంతే కాకుండా 1966లో తీసుకున్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును తిరిగి ఇచ్చివేసాడు.ఆయన కథకుడే కాదు నటుడు కూడా . ఆయన వ్రాసిన ***నిజం*** నాటకంలోను, గురజాడ కన్యాశుల్కం నాటకంలోను నటించాడు. నిజం నాటకం ఆరోజుల్లోనే, అంటే 1962 ప్రాంతంలో, వంద ప్రదర్శనలు ఇవ్వడం విశేషం.

**మరణం** : ప్రతివాడు తాను వ్రాస్తున్నది ఏమంచికి హాని కలిగిస్తుందో, ఏ చెడ్డకు ఉపకారం చేస్తుందో అని ఆలోచించవలసిన అవసరం వుందని నేను తలుస్తాను, మంచికిహాని , చెడ్డకు సహాయమూ చెయ్యకూడదని నేను భావిస్తాను" అన్నాడు రావిశాస్త్రి. 1922 జూలై 30న పుట్టి, పీడిత, తాడిత ప్రజల పక్షాన న్యాయంకోసం పోరాడి, విరసం వ్యవస్థాపకుల్లో ప్రముఖుడిగా నిలిచి, అన్యాయాల నెదిరించి నెలల తరబడి జైలు పాలై, ప్రభుత్వ బిరుదుల్ని, అవార్డుల్ని తిరస్కరించి, పతితుల కోసం, భ్రష్టుల కోసం, బాధా సర్పదష్టుల కోసం దగాపడ్డ తమ్ముల కోసం, చల్లారిన సంసారల కోసం, చీకట్లు ముసిరిన బ్రతుకుల కోసం. తుది శ్వాసవరకు అవిశ్రాంతంగా ఉద్యమించి 1993, నవంబర్ 10 న రావిశాస్త్రి పెన్ను, కన్నుమూశాడు.

## తాతకో నూలుపోగు

బండారు ప్రసాద మూర్తి, ప్రముఖ కవి,విమర్శకులు
సేకరణ : Ch.షారోన్ కీర్తన I.B.Com(CA) ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం

ఎన్నాళ్ళ నుంచో నిన్ను
నా పద్య సింహాసనం మీద ప్రతిష్ఠించాలనుకున్నాను
నువ్వు ఇప్పుడు లేవు నీ మగ్గం వుంది
తాత తాత !
వెండి వెన్నెల జరీచీరల నేతగాడా
బతుకంతా బాధల బస్తాల మోతగాడా
పద్మశాలివి నువ్వు ప్రతిభాశాలివి
అగ్గిపెట్టిలో అరున్నార గజాల పద్యాన్ని మడచి పెట్టిన
ఆదిమ కళాకారుడివి
మా ఊరి బోసి ముడ్డిమీద ఇంత గుడ్డముక్క కప్పిన
నీ ఔదార్యానికి
నిన్ను దిక్కులేని శవాన్ని చేసి
ఊరు గొప్పగా రుణం తీర్చుకుంది
తాత! ఆత్మహత్యల పాలైన ఎందరో చేనేత కార్మికుల
చివరికేకలా ఉండే వాడివి
ఏం రాయమంటావు తాతా!
మగ్గం గోతిలో నువ్వు మౌనంగా కూర్చుని
కాళ్లతో అణగాతొక్కుతూ
చేత్తోకుచ్చుతాడు లాగుతూ
శరీరాన్ని అటూ ఇటూ నాడితో పాటు ఆడిస్తుంటే
నీరక్త మాంసాలతో
ఒక మహోన్నత వస్త్రకావ్యం తయారవుతుంటే
అద్భుత దృశ్యాన్ని చిత్రించాలని
చిన్నప్పుడే నేను ఎన్ని కలలు కన్నాను
బ్రతుకునాడెలో కండల కండెను కదిలించి కరిగించి
పురిపాకలో వస్త్రసౌధాలు కట్టిన వైభవంనీది
రామ పాదుకల్ని మా గుండెల మీద పెట్టుకుని
నీ పావుకోళ్ళని మగ్గం గోతిలోనే సమాధి చేసిన
దుర్మార్గం మాది.

రోడ్డు పొడవునా పడుగుపన్ని
నీ ఊపిరితిత్తుల్ని ఊడేత్తులు చేసి
ఎగ శ్వాసదిగ శ్వాసాదుగసాలు కాగా
అటు పక్క నువ్వు ఇటు పక్క మామ్మ
కుంచి పట్టుకుని పరుగులు తీస్తుంటే
అద్భుత కళాఖండం ఏదో ఆవిర్భవించబోతున్నట్టు
ఊరు ఊరంతా ఒకటే కోలాహలం
సంచిలో చుక్కల రత్నాన్ని నింపుకొని
వెన్నెల వ్యాపారి నీతో బేరానికి దిగి వచ్చేవాడు
బతికంతా ఒకే నాసిరకం
వెలుగు బట్టనునేసినేసి అలసిపోయి
పగటినేతగాడు నీ దగ్గర పాఠాలు నేర్చుకునే వాడు
కాలం కదురు మీద నరాల దారాలతో
కండెలు చుడుతూ మామ్మ
నీ కళా కౌశలాన్ని కళ్లతోనే మెచ్చుకునేది
తన ఖాళీ గుండెమీద జానెడు రవిక గుడ్డ కప్పలేని
నీ లేమితనానికి కాసింత నోచుకునేది
ఇంతలోనే షావుకారు
నీ కొత్త కోకను కోడి పిల్లల తన్నుకుపోయి
పాతబాకీ కింద జమ కట్టేస్తే
నీ గుండె గుడ్డ పట్టుకున్న పిగిలనచప్పుడు
నాకు ఇంకా వినబడుతూనే ఉంది
తాత తాత నువ్వు ఇప్పుడు నా పద్యంలో
పడుగూ పేకలా అల్లుకుపో తాత!
నా గుండెరాట్నంలో ఈ కలం కదురుకి
నువ్వు నురో నంబరు నూలు దారానివై చుట్టుకుపో తాత
నా నెత్తుటిలో గుంజి ఆరేసిన
ఈ పద్యం పంచెలసాపుకి
నువ్వు మానవత్వపు అంచువై అంటుకుపో తాతా.

# మోయలేని ఒక మధురానుభవం

– బండారు ప్రసాద మూర్తి , ప్రముఖ కవి,విమర్శకులు

నిన్న డిగ్రీ కళాశాల విద్యార్థులతో నా ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం డిగ్రీ కళాశాల, గణపవరం డిగ్రీ కళాశాల సంయుక్తంగా తెలుగు విభాగం వారు ఏర్పాటు చేశారు. **"తాతకో నూలు పోగు కవితో ముఖాముఖి"** అని ఈ కార్యక్రమానికి పేరు పెట్టారు. నేను మా ఊరు వస్తున్నాను అని తెలిసి నిడమర్రు పక్కనే ఉన్న గణపవరం డిగ్రీ కాలేజీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలతో దాదాపు గంటన్నర సంభాషించాను.

నా జీవితం, సాహిత్య ప్రస్థానం, నేను, నా కవిత్వం తిరిగిన అనేక మలుపులు ఇవన్నీ కూడా వాళ్లతో ముచ్చటించాను. పిల్లలు నాతో మాట్లాడినప్పుడు, వాళ్ళ అభిప్రాయాలు విన్నప్పుడు, వాళ్ళకి ఒక కవిపట్ల ఎంత ఆసక్తి ఉంది, ఆ కవిని చూడాలని ఎంత ఉత్సాహపడ్డారు, ఆ కవి తో మాట్లాడాలని ఎంత ఆరాటపడ్డారు, ఆ కవి ఎలా ఉంటాడు అని ఎంతగా ఎన్ని ఊహలు చేశారు, ఇవన్నీ కూడా వాళ్ళ నోటి నుండి తెలుసుకున్నప్పుడు నాకు ఒకటే ఉక్కిరిబిక్కిరి.

పుట్టిన ఊళ్లో పక్కనే ఉన్న కాలేజీలో నా కవిత పాఠ్యాంశంగా ఉండడం ఆ కాలేజీకి వెళ్లి అక్కడ నేను పిల్లల ముందు నిలబడి నా కావ్య ప్రస్థానం గురించి మాట్లాడటం నిజంగా ఎంత గర్వంగా ఉందంటే బహుశా ఆ గర్వాన్ని ఏ నోబెల్ ప్రైజ్ తోనూ కొలవలేం. అద్భుతంగా గడిచింది నిన్నంతా. నేను మాట్లాడ్డానికి ముందు నా గురించి ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా చేశారు. ఒక అమ్మాయి వచ్చి నా ప్రొఫైల్ వివరిస్తూ మాట్లాడుతున్నప్పుడు స్క్రీన్ మీద నా గురించి ఆ డీటెయిల్స్ పడుతున్నాయి. నేను రాకముందేవీళ్లెంత వర్క్ చేశారా అనిపించింది.

కార్యక్రమం అయిపోయిన తర్వాత ఇక పిల్లలంతా నన్ను చుట్టుముట్టారు. ఫోటోలుఫోటోలు. నేనేమన్నా సినిమా సెలబ్రిటీనా ఎందుకమ్మా నాతో ఫోటోలు అంటే మీరు సినిమా సెలబ్రిటీల కంటే ఎక్కువ మాకు అని వాళ్ళు అన్నప్పుడు నాకు ఆపుకుందామన్నా ఆగలేదు కళ్ళలో నీరు. మరపురాని ఒక అనుభవాన్ని అనుభూతిని గొప్ప జ్ఞాపకాన్ని మోసుకుంటూ ఈరోజు హైదరాబాద్ చేరుతున్నాను.ఒక పాఠ్యాంశంగా ఒక కవిత ఉంటే అది ఎంతగా విద్యార్థుల్లో కలకలం సృష్టిస్తుంది.. ఆలోచన రేకెత్తిస్తుంది.. ఆ కవి ఏం చెప్పాడు ఎందుకు చెప్పాడు ఎలా చెప్పాడు ఈ విషయాలు తెలుసుకోవడంతో పాటు, ఆ కవి గురించి తెలుసుకోవాలన్న కుతూహలం పిల్లల్లో కలగడం ఇదంతా నాకు ఏదో తెలియని లోకంలోకి వెళ్ళినట్టు అనిపించింది.

నేను రాకముందే మా ఊళ్లో డిగ్రీ చదువుతున్న ఆ కాలేజీ పిల్లలు మా ఇంటికి వెళ్లి మా ఇల్లు చూసి ఇంటి చుట్టూ తిరిగి పరిసరాలు చూసి నేను ఎక్కడ పుట్టాను, ఎక్కడ పెరిగాను తెలుసుకొని సర్వే చేశారంట. ఆ విషయం కూడా పిల్లలు వచ్చి నా దగ్గర చెప్తే నాకు మరో స్వీట్ షాక్. నమ్మాలా వద్దా అన్న ఆలోచనలో పడిపోయాను. ఇదంతా ఎంత చెప్పుకున్నా ఈ ఆనందపు బరువుని ఇప్పట్లో దించలేను. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించే తొలకరి మేగజైన్ ని నాతో ఆవిష్కరింపజేశారు.

ఈ గొప్ప జ్ఞాపకాన్ని మిగుల్చుకొని నేను ఈరోజు తిరిగి వచ్చాను. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యంగా సుంకరగోపాల్ కవి, నా ఆత్మీయ సోదరుడు అతని సహచరులు గణపవరం డిగ్రీ కాలేజీ అధ్యాపకులు రమణ మొదలైన వాళ్ళు అందరికీ చాలా రుణపడి ఉన్నాను. వాళ్ళు నా గురించి ఎంతో గొప్పగా చెప్పబట్టే కదా విద్యార్థులు ఇంతగా స్పందించారు. అందరికీ పేరు పేరున నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇలాంటి కార్యక్రమం జరిగిన ప్రతిసారి నేను ఎండ్లూరి సుధాకర్ ని గుర్తు చేసుకుంటాను.ఈ కవిత ఆంధ్రప్రదేశ్ డిగ్రీ సిలబస్ లో చేరడానికి ఆయన పుణ్యమే. ఆయన నా పేరు ప్రతిపాదించడం వల్లనే ఇది జరిగింది.

## మానవత్వ పరిమళం ... సామూ కవిత్వం

**డా. సుంకర గోపాలయ్య తెలుగు శాఖాధ్యక్షులు**

DRG **ప్రభుత్వడిగ్రీ కళాశాల, తాడేపల్లి గూడెం,పశ్చిమ గోదావరి జిల్లా ,ఆంధ్రప్రదేశ్.**

సాంబమూర్తి కి మనుషులంటే వల్లమాలిన ప్రేమ. తన అమ్మ,నాన్న తనని విపరీతంగా ప్రేమించినట్టు ఈ కవి మనుషులపట్ల గొప్ప ప్రేమను చూపిస్తాడు. జీవనోత్సాహాన్నికలగంటున్నాడు. ఇతని వాక్యాలు మట్టిని చీల్చుతూ పైకి వస్తున్న విత్తనం పడే వేదనతో నిండి ఉంటాయ్.చెట్టు నుండి రాలుతున్న ఆకు కార్చే కన్నీటి చెమ్మ కనిపిస్తుంది.గుండె పొదుగు వట్టిపోయిన మనుషుల కోసం ఈ కవి, అడుగడుగునా వేదన చెందుతున్నాడు.

నీడల్ని పెకళించుకుని
శూన్యం ఊడ
ఇళ్లలోకి ఎప్పుడు దిగబడిందో తెలీదు
బయటకి ఇళ్ళన్ని ప్రశాంతంగా కనబడుతున్నా
లోపల గదులు గదులుగా శూన్యం
ఎప్పుడు విస్తరించిందో తెలీదు

"ఇప్పుడిక్కడ ఏ మనిషి హృదయం లోను మనం అనే ముడి ఖనిజపు నిల్వల్లేవు" అనే వాక్యం రాయడానికి ఇతను ఎంత నైరాశ్యం పొంది ఉండాలి. ఈ సింథటిక్ భూగోళం లో ఇప్పుడు నడుస్తున్న వర్చువల్ ఋతువు గురించి సాంబమూర్తి కి ఎరుక ఎక్కువ. అందుకే వదలి పోవాల్సిన చెదలు గురించి హెచ్చరిస్తున్నాడు. హృదయాల్లో నాటాల్సిన నారుమడి గురించి గుర్తుచేస్తున్నాడు. శకలాలుగా ఉన్న మనిషి ఏకమయ్యే క్షణాల్ని కోరుకుంటున్నాడు.

కవిగా సాంబమూర్తి ప్రయాణం ఈ సంపుటి తో స్థిరపడింది. అందుకోసం ఈ కవి ఏమి చేశాడు. విస్తృతంగా చదివాడు. నేటి సమాజాన్ని ఎలా చూడలో, తాను చేసిన సమాజాన్ని పాఠకుల కు ఎలా చూపాలో తెలుసుకున్నాడు. ఇతని వాక్యం శిక్షణ పొందిన ఉద్యమకారుని శ్వాసలా కనిపిస్తుంది.

నువ్వెళ్ళిపోయాక కూడా
నీ లోనుంచితవ్వుకొనీతవ్వుకోనీ
ప్రపంచం
తలపాగా చుట్టుకోవడానికి

గుండెల మీద గర్వంగా ముద్రించుకోవడానికి
నీవు పుట్టిన నేలలో
నీదైన ఏదో నిధిని
నువ్వు బతికున్నప్పుడే పాతిపెట్టాలి!

సామూ కి కవిత్వం అంటే మట్టి మీద రైతు కున్నంతప్రేమ.చెట్టు మీద పిట్టకున్నంత అభిమానం. అతని వాక్యాలు అమ్ వాసనవేస్తుంటాయ్. వాక్యాల్లో మానవత్వపు పరిమళం గుప్పుమంటుంది. రైతు వాసన వేస్తుంటాయ్.

చాలా వేగంగా కవిత్వం కాగలడు. కానీ అదుపు ఉంటుంది. నిబ్బరం ఉంటుంది. సామూ నాకు పార్ట్ టైం కవిగా అనిపించడు.కార్మికుడి లా ఓవర్ టైం చేస్తాడు. ఎలా కవిత్వం చేయాలో తెలుసు. కవిత్వం అయ్యే సమయం తెలుసు.ఆ సందర్భాల్లో అతను తీక్షణంగా ఉంటాడు. మెతుకు ఉడికినట్టు ఉంటాడు. అల్లకల్లోలం గా ఉంటాడు. ఇలా చెప్పడానికి ఈ సంపుటి లో అనేక ఆధారాలున్నాయి.కవిత్వనిర్మాణం,నడక చూస్తే ముచ్చటగా ఉంది. అతను రూపకాలు,ఉపమాలు అరువు తెచ్చుకోలేదు. తెలిసిన దాని నుండి తెలియని వైపు తీసుకుపోవడం, కొన్ని సూత్రాల నుండి సాధరణీకరించడం ఇవన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఎప్పుడోసారి
నులకమంచం వదులైపోయినట్టు
జీవితాలు కూడా వదులైపోయి
మనం తాళ్ళుతాళ్ళుగా వేరుపడ్డామని గుర్తిస్తాం.
ఆక్టోపస లా శూన్యం
ఎనిమిది దిక్కుల నుంచీ చుట్టేస్తుంది
అపనమ్మకం కొండచిలువ లా వచ్చి
మనమధ్యకూర్చుంటుంది
ముదిరిన వడ్లగింజ లా నవ్వేవాడు
వానా కాలం ముసురుకు నిండిన
పెద్ద కాలువలా తృప్తి గా నవ్వేవాడు

పైన నేను చెప్పిన ప్రతిపాదించిన కొన్ని ప్రకటనలకు ఇవి కొన్ని సాక్ష్యాలు.సామూ తాజాగా ఉన్నాడు.వెన్ను తీసి నవ్వుతున్న పైరులా ఉన్నాడు.సారవంతమైన సమాజాన్ని ఆశిస్తున్నాడు.

రాసిన వాక్యం ఎంత వరకు విజయవంతం అవుతుంది అనేది,పాఠకునిఆలోచనలపై,ఊహలపై అది కలిగించే ప్రభావం మీద ఆధారపడి కూడా ఉంటుంది.క్రియాశీలకం అయిన పాఠకుడు కొంత అలవాటు పడి ఉంటాడు. కొంత ఊహించగలడు. వాక్యాన్ని పూరించగలడు. ఈనాటి కవి దాన్ని బ్రేక్ చేయగలగాలి. పాఠకుని ఊహాల్ని,ఆలోచనల్ని సరిగ్గా ప్రతిబింబించగలగాలి.లేదా అతని ఊహించలేని విషయాన్ని చెప్పగలగాలి. అందరికి కొన్ని సామాన్యం గా ఎదురయ్యే అనుభవాలు ఉంటాయి. ఇల్లు కట్టుకోవడం, నిద్రలేచే ఊరు, స్నేహితులనుంచి దూరం కావడం ఇలాంటివి కొన్ని అనుభవాలు ఉంటాయి. ఇలాంటి వస్తువులపై కవిత రాసినప్పుడు ,చదివిన పాఠకుడు కూడా ఓహ్ ఈ కవి నా అంతరంగాన్ని ఎలా పట్టుకున్నాడు. అచ్చు నా లాంటి ఆలోచనలు ఉన్నాయి అని సంబరపడాలి. లేదా అసలు పాఠకుడు ఏ రకం గానూ ఊహించలేని విషయాన్ని చెప్పటం ద్వారా కవిత ఆనందాన్ని కలిగించాలి.ఈ సంపుటిలో.. "మొలకెత్తుతున్న ఇల్లు" అనే కవిత అందరి

జీవితాలకు పరిచయం ఉండే వస్తువు. సొంతింటి కల నిజమయ్యే క్షణాలు కోసం ఎదురుచూసే అనుభవం ఎలా ఉంటుందో అందరికి తెలుసు.

పునాది పద్ద మంటే
దున్ని చదును చేసిన పొలం లో
విత్తులు వేసినట్టే
గోడలు మొలుస్తుంటే
చినుకు కడుపులో
ఇంద్రధనస్సు పద్దట్టే

ఈ కవిత ఇలా మొదలై, ప్రసూతి గది ముందు పచార్లు చేసే భర్త ఆలోచనల వరకు వెళ్తుంది. ఆ నీడ కింద వాలే పిట్టలు,ఎగరబోయే తూనీగలు, గోడల మీద పువ్వులను చూసి అతుక్కునే సీతాకోకచిలుకలు ఇలా కవి చేసే ఊహలు,పాఠకుడిఊహల్ని దాటి ఉంటాయి. కిటికీల్ని సున్నితంగా తెరవండి నా కనురెప్పల్ని కర్టెన్లు గా వేసుంచాను అనడం ద్వారా కవి హృదయం తెలుస్తుంది.

ఏది ఉత్తమ కవిత్వం, ఏది కాదు అనే విషయం మీద చర్చ ఇప్పటిది కాదు. కవి కి, పాఠకుడికి మధ్య కుదిరే లంకె మీద , వారి వారి అనుభవాల మీద ఆధారపడి నిర్ణయించుకోవాల్సిందే. కవి చూపు వెంట పాఠకుడు నడవాలి. ఆ చూపు కాంతి వంతంగా ఉండాలి. గుండెల్లో వెలుగు ప్రసరించాలి. పాఠకుడికి కవి దగ్గర కావాలి. అప్పుడు ఇద్దరికి తృప్తి కలుగుతుంది. "నాలుగు రెక్కల పిట్ట" లో కవిత్వం అలాంటి తృప్తి ని కలిగిస్తుంది.

మెతకరంగుపూలు, వంకరచెట్ల అడవి లాంటి కవితల ద్వారా సామూ ఒక సామాజిక చైతన్యాన్ని ఆశిస్తున్నాడు.వెలుతురు కలలు కూడా ఇదే చెప్తుంది.సామూ శత్రువు ని గుర్తుపదుతున్నాడు. చూపిస్తున్నాడు. గెలవడానికి మార్గం వెతుకుతున్నాడు. తన ప్రాంతం గుండె అవుతున్నాడు. అక్కడి విధ్వంసాన్ని ఎలుగెత్తి చెప్తున్నాడు. రైతు ఉద్యమ నేపథ్యంలో రాసిన కవితలు బాగున్నాయి.

సామూ వాక్యనిర్మాణం పై నాకు కొంత అసంతృప్తిఉంది.కొన్ని వాక్యాలు విరిచి కింద పేర్చినట్టుగాఅనిపిస్తున్నాయ్. పదాలు అవే రిపీట్ అవుతున్నట్టు ఉన్నాయి.అలాగే కొన్నిచోట్ల కవితలోకి వెంటనే పోలేని స్థితి కూడా నేను అనుభవించాను. ఐతే మరింత మంచి మనిషి కోసం, మరింత మంచి కాలం కోసం, మరింత మంచి సమాజం కోసం పదే పదే తపన పడే కవికి ఇవి పెద్ద లోపాలు ఏమి కావు.సామూ కవిత్వాన్ని అందరూ చదవాలి. చదివి, మనం చెప్పే నాలుగు మాటలు అతనికి మరి కొన్ని రెక్కలిస్తాయ్.పుస్తకం కోసం **9642732008** నెంబర్ లో కవిని సంప్రదించండి. ఈ పుస్తకం లో అనేక వాక్యాలు గురించి ఇంకా చెప్పొచ్చు. సామూ అనుక్షణం కవిత్వం ఐపోతాడు. అతని తీక్షణమైన చూపుల్లో వాక్యాలు తిరుగుతూ ఉంటాయి. అప్పుడప్పుడు విరామం కూడా కవిని శక్తివంతుణ్ణి చేస్తుంది.

ఖాళీ కనబడిన చోటల్లా అక్షరాల్ని నాటుతున్న సామూకి అభినందనలు.

## నా తొలి అడుగులు

– పరమాని స్వాతి, బియస్సీ రెండవ సంవత్సరం(BZC)
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం

నా జీవితం గురించి తెలుసే ముందు! నా పేరు పరమాని స్వాతి. నిజానికి నేను పరమనువంత చిన్నగానే ఉంటాను చూట్టానికి . అమ్మ మార్త నాన్న శ్రీను. నాకు ఒక చెల్లి ఉంది తన పేరు స్నేహ. అయితే నేను పుట్టినపుడుఅంట మా అమ్మ చాలా వేదన పడింది అంట. ఎందుకు అంటే నేను లేకలేక పుట్టిన పెద్ద కూతురుని. అమ్మకి పెళ్లి అయినా మూడు సంవత్సరాలుకి నేను పుట్టాను అంట.నేను పుట్టడం కోసం మా అమ్మ ఎన్నో చర్చులు తిరిగిందిఅంట . ఎన్నో మొక్కులు మొక్కిందిఅంట. నేను పుట్టగానే నాన్న చాలా సంతోషించాడుఅంట. అయితే మా ఊరు పెద్దనింద్రకొలను. మేము ఇప్పుడు ప్రెసెంట్ ఉంటున్న ఊరు చిన్న నింద్రకొలను. ఎందుకు అంటే కొన్ని సమస్యలవల్ల అంటే ఆర్థికసమస్యలు ఉండటం వల్ల మేము వేరే ఊరు మారవవలసి వచ్చింది. అప్పుడు నేను చిన్నపిల్లని. అద్దె ఇంట్లో ఉండేవాళ్ళం. ఎన్నో కష్టాలు పడ్డారు. నన్ను పెంచడం కోసం అయితే నేను రెండొవ తరగతి చదువుతున్నపుడు అనుకుంట సైకిల్చక్రంలో కాలు పెట్టేశా. అప్పుడే అమ్మ కడుపుతో ఉంది. అప్పుడు కడుపులో స్నేహ ఉందనమాట.

నాన్న పనికి వెళ్లి రాత్రి సమయంలో వచ్చేవారు. పాపం అమ్మ నన్ను చూసుకుంటూ ఉండేది. నా కోసం ఎన్నో కష్టాలు పడింది. ఇదిఆలా ఉండగా కొంచెం కాళ్ళు తగ్గిందిలే అని అనుకునేటప్పటికి రెండోకాలు కూడా సైకిల్చక్రంలో పెట్టేసా. అప్పుడు అమ్మకి ఇంకా కష్టం అయిపొయింది. నాజీవితంలో నిజం చెప్పాలంటే మాకు ఇప్పటికి కూడా ఏ లోటు లేకుండా మమల్ని పెంచారు కష్టం మొత్తం వారిదే.అయితే చెల్లికడుపులో ఉన్నపుడు అబ్బాయి అనుకున్నారట.తను పుట్టినప్పుడు అబ్బాయి పుట్టాడు ఏమో అని అందరూ అనుకున్నారట. తీరా చూస్తే అమ్మాయి అయిపోయింది.నాన్న కొంచం బాధపడ్డారట. అబ్బాయిపుడితే బాగుండు . వారసుడు ఉన్నాడు అనుకునేవాడు. దేవుడుకి ఇష్టం లేదు ఏమో అబ్బాయిని ఇవ్వడం మాకు. అయినా నాన్న మాకు ఏ కష్టం రాకుండా పెంచారు. నాకు ఒకటో తరగతి నుంచి నాలుగో తరగతి వరకు ఎం గుర్తులేదు. అయితే అయిదో తరగతి నుంచి బాగా గుర్తువుండేది. నాకు బడి అంటే చిన్నపుడు చాలా భయం. స్కూల్కి వెళ్లకూడదకునే దానిని. వేరేవాళ్ళ ఇంట్లో ఉండి స్కూల్ అయిపోయే టైమ్కి ఇంటికి వెళ్లేదాన్ని. ఒకరోజు నాన్నకి దొరికేశానులెండి. అది వేరే విషయం.

ఇంక అంగన్వాడీకి వస్తే నాకు ఇష్టమైన స్కూల్ అది. అక్కడి ఉప్మాఅంటే నాకు చాలా ఇష్టం. అదితినడానికేవెళ్లేదానిని. అంగన్వాడీ పద్మ టీచర్నన్ను బాగా చూసేవారు. కానీ ఇప్పుడు పిల్లలకి స్కూల్కి వెళ్లి ఉప్మాతిని పడుకోండిరా అంటే వాళ్ళు వెళ్లకుండా మారం చేస్తున్నారు. ఆలా అంగన్వాడీ అయిపొయింది. ఇంకా స్కూల్విషయానికి వస్తే అయిదో తరగతి బాగా చదివేదానిని. నాకు లెక్కలుఅంటేచాలాభయం. నాకు సైన్స్ అంటే చాలా ఇష్టం. స్కూల్లైఫ్ చాలా బాగుండేది. ఆరోజులు గుర్తు వస్తుంటే నాకు చాలా బాధగాఉంది. మంచిరోజులనుకోల్పోయానుఅని. అయితే అక్కడ చదువు కూడా బాగా చెప్పేవారు. మాస్కూల్ పేరు M. P. P. No.1 స్కూల్ అన్నమాట. అయితే స్కూల్రోజులు అయిపోయాయి.

హైస్కూల్లో చేరగానే నాకు భయం మొదలు అయ్యింది. ఎందుకOటే లెక్కలు ఉంటాయని నాకు ఏమో అవి రావు. నేను ఎక్కువగా సైన్స్మీద ఇంటరెస్ట్ పెట్టేదానిని.అక్కడి టీచర్లు వాతావరణం చాలా బాగుండేది. మాది చాలా పెద్దది హైస్కూల్. అయితే బాయ్స్ గర్ల్స్ ఆడుకునేవాళ్ళం. మా మధ్య ఎలాంటి ఫీలింగ్స్ ఉండేవికావు. చాలా సరదాగా గడిచింది. కలిసి ఆడుకునే వాళ్ళం. అయితే మాకు నైట్టైమ్ ఈవెనింగ్ క్లాసులు పెట్టేవారు. అందరం వెళ్ళేవాళ్ళం. ఎందుకంటే నైట్ కూడా ఫ్రెండ్స్ తో ఉంటాం కదా

అందుకు. నేను ఎవరికీ ఇచ్చిన ఇవ్వకపోయినా ఫ్రెండ్షిప్ ఫస్ట్ ప్రియారిటీ ఇస్తా. కొత్త స్నేహాలు కొత్త పరిచయాలు అవుతాయి. కొంచెం భయం వేసింది.

నేనుముందు గీతాంజలి కాలేజీలో జాయిన్ అయ్యా. అక్కడనచ్చకరాజమండ్రిహాస్టల్కివెళ్లెను. అక్కడ మూడు రోజులు ఉన్న . అంతే ఇంక నాన్న నేను ఉండలేకపోయాం. ఒకరిని చూడకుండా ఒకరు. అయితే నిజం చెప్పాలి అంటే మానాన్న చిన్నపిల్లాడిలా ఏడ్చేశారు నాకోసం. అక్కడ హాస్టల్లో సీనియర్ అక్కవాళ్ళు ఫోన్ ఇచ్చేరు. అయితే ఫోన్చేసి నాన్న అనగానే అమ్మ నేను ఉండలేకపోతున్నా. వచ్చేయమ్మ అని ఏడ్చారు. దాంతో నాకు మాట్లాడలేకపోయినా. ఈ కథ రాస్తుంటే నాకు ఏడుపు వస్తుంది. అయితే మా అమ్మ అంట ఒకసారి చిలక జోతిష్యం చెప్పేవారు ఇంటికి వస్తే నా కోసం చూపించింది అంట. అయితే అతను నాకు ప్రాణ గండం ఉంది అని చెప్పారు అంట. దాంతో అమ్మ ఈ విషయం నాన్నకి చెప్పింది. నాన్న నువ్వు ముందే నాకు ఈ విషయం చెప్పాలిగా నా పెద్దకూతురు అక్కడ ఎన్నికష్టాలు పడుతుందో అని ఏడ్చారు అంట.

చిన్నపిల్లాడిలా ఏడిస్తే పక్క ఇంటివాళ్ళు వచ్చి ఎంతప్రేమ ఉంటే మాత్రం నీ దగ్గరే పెట్టుకుంటావా ఏంటి అని అనేవారు. నా జీవితంలో నేను ఎక్కువగా మా నాన్న కోసమే ఏడ్చడం ఎందుకో తెలియదు . నాన్న అంటే నాకు ప్రాణం పిచ్చి ప్రేమ.అయితే నాన్న అప్పుడు ఫోన్చేసి నేను వచ్చి తీసుకు వచ్చేస్తాను.నువ్వు కానీ రాకపోతే ఇంక జన్మలో నిన్ను చూడడానికి రాను అని చెప్పారు. అయితే నేను వచ్చేస్తా నాన్న ఉండలేకపోతున్నా అని చెపితే తరువాత రోజు వచ్చి ప్రిన్సిపాల్గారి దగ్గరకివెళ్ళాం T.C ఇవ్వరు ఏమో అనుకున్నాం. నాన్న కంటతడి చూడగానే T.C ఇచ్చి వెళ్ళమ్మన్నారు. ఆప్రిన్సిపాల్కి ఎంత కృతజ్ఞతలు చెప్పినా తక్కువే అయితే ఇంటికి వచ్చేసాం. అప్పుడు ఆ రోజు కడుపునిండా తిని హాయిగా నిద్రపోయా.

తర్వాత రోజు ఏ కాలేజీలో జాయిన్ అవ్వాలనే సరికి గణపవరం చింతలపాటి బాపిరాజుగారి కళాశాలలో జాయిన్ అయ్యాను.నాకు సైన్స్మీద ఉన్న ఇంటరెస్ట్తో BZC తీసుకున్న. ఒకరు తెలియదు ఆలాగే ఉండేదాన్ని. అయితే కొంతమంది ఫ్రెండ్స్పరిచయం అయ్యాక భయం పోయింది. అయితే ఇంటర్బాగానే చదివేదాన్ని. మంచిమార్కులుతోపాస్అయ్యాను. ఇంటర్సెకండ్ ఇయర్కూడా బాగారాసాను. అయితే ఇంక సెలవులు ఇచ్చారు. ఇంక ఇంటి దగ్గరేకదా.

ఇంటర్ పాసయ్యాక ఇంక డిగ్రీ చదవమ్మన్నారు.ఇంక డిగ్రీలో జాయిన్ అయ్యాను. ఇక్కడ కొత్త ఫ్రెండ్స్ అయితే ఎవరూ లేరు. అంతా మా ఇంటర్ లో ఉన్న వారే . ఇంకా అలవాటు అయిపోయింది. కొంచెం గర్వం కూడా పెరిగింది. అది వేరే విషయం. కానీ ఇంటర్ కూడా అంత అల్లరి చేయలేదు కానీ ఇక్కడ డిగ్రీ మాత్రం బాగా పెరిగింది. నాకు నా ఫ్రెండ్స్ తో కలిసి కాలేజీ ఎగకొట్టడం ప్రారంభించాము. అయితే మా బాటనీ మేడం వెరీ ఫ్రెండ్లీ. ఆవిడ అంటే నాకు చాలా ఇష్టం. ప్రతి విషయంషేర్ చేసుకుంటారు. షేర్ చేస్తాము మేము కూడా. మాతో బాగా ఉంటారు మంచి చెడు అన్నీ చెబుతారు.

ఎవరితో ఎలా ఉండాలి అంతవరకు చనువుగా ఉండాలి అని నేను ఆవిడ దగ్గర నేర్చుకున్నాను. మేడమ్ అంటే నాకు కాదు మా ఫ్రెండ్స్ అందరికీ ఇష్టమే. అయితే మేడమ్ కి బాగా కనెక్ట్ అయ్యా.ఇప్పుడు ప్రస్తుతం అయితే బాగా చదువుతున్నాను .నా జీవితంలో ఎన్నో కష్టాలు ఉన్నా నేను ఎప్పుడూ నవ్వుతూనే ఉంటూ ఇంట్లో ఎన్ని సమస్యలు ఉన్నా నవ్వును మాత్రం ఎప్పుడు దూరం చేసుకోను. నేను ఎప్పుడుకూడా వెకిలి గా నవ్వను. హాట్ ఫుల్గా నవ్వుతాను. నా నవ్వు అంటే మా ఫ్రెండ్స్ కి చాలా ఇష్టం. నాన్నకి ఎప్పుడు ఏ విషయంలోనూ భయపడను. ఏదైనా నాన్నతో డైరెక్ట్ గా చెప్తాను. నేను చెప్పకపోయినా నాన్న నన్ను పర్సనల్ గా అడుగుతారు. అంటే ఏ విషయంలో అయినా అది ప్రేమ విషయమే కావచ్చు. ఏదైనాఎందుకంటే అర్థం చేసుకుంటారు కానీ ఇప్పుడు వరకు అలాంటిది ఏదీ జరగలేదు అండి. కానీ ఫ్యూచర్ లో ఏమైనా ఉంటే తప్పకుండా నాన్నకు చెప్తాను.

ఇంకా నాకు ఇష్టమైన పని శుభ్రంగా తిని పడుకోవడం. నిజం చెప్పాలంటే నాకు వంట రాదు. కానీ నేర్చుకోవాలని ఇంట్రెస్ట్ ఎక్కువ. మీరు చెప్పారుగా వంటలు బుక్ ఉందని. అది నాకు దొరికితే బాగుండనిపిస్తుంది. ఖచ్చితంగా ఏదో ఒక రోజు వంట చేసి చూపిస్తాను. నేను చికెన్ కర్రీ ఒకటి ఏదో కొద్దిగా నేర్చుకున్న అంత బాగా కుదరకపోయినా నాన్న బాగుందని తింటారు . కొంతమంది వంటలు బాగా చేస్తారు. వాళ్ళని చూస్తే నాకు అసహ్యం వేస్తుంది. నేను ఎందుకు వండలేను అని. కానీ బాగా తింటూ సినిమాలు ఎక్కువగా కాదు చాలా చాలా ఎక్కువగా చూస్తా.అది కామెడీ సినిమాలు అయితే అస్సలు మిస్సాను. నాకు బ్రహ్మానందం గారు అంటే చాలా చాలా ఇష్టం. ఆయన చేసిన కామెడీ సినిమాలు అస్సలు మిస్సాను. అలాగే చెబుతున్నానని ఏమనుకోవద్దు నేను సీరియల్స్ కూడా ఎక్కువగా చూస్తా. నాకు ఇష్టమైన వంట అంటే కర్రీ గుత్తి వంకాయ కూర. మాఅమ్మచాలా బాగా వండుతుంది. నేను మొదట్లో మా బాబాయ్ కి చికెన్ కర్రీ వండిపెట్టాను. అప్పుడు బాబా

ఇంక నాకు జాలి కూడా ఎక్కువే. ఇంటి దగ్గరికి చిన్న చిన్న కుక్క పిల్లలు వస్తాయి మా అమ్మ వాటిని కొడుతోంది. నిజంగా నేనుఏడ్చేచేసేదాన్ని. మా అమ్మ లోపలికి వెళ్ళగానే మా ఇంటి ఎదురుగా ఉన్న షాప్ కి వెళ్ళి బిస్కెట్లు కోనీ వాటికి పెట్టేదాన్ని. అవి ఇంకా నాకు అలవాటు అయిపోయాయి. మా ఇంటి దగ్గరే తిరుగుతాయి పాపం. నాకు కుక్కలు అంటే చాలా ఇష్టం. ఎవరైనా వాటిని కొడితే ఊరుకోలేను తిట్టేస్తాను ఏటి చేస్తాను. అప్పుడప్పుడు నాకు నేను ఒంటరిగా ఉన్నప్పుడు ఏడ్చేస్తుంటాను.అది ఎందుకో తెలియదు. నాన్న కష్టం గురించి ఏడుపు వస్తుంది ఎందుకంటే నాన్న డైలీ పని కి వెళ్తారు.

నేను చెల్లి ఆటోలో కాలేజీ కి వెళ్తాము . నెల వచ్చేసరికి నేను 1400 చెల్లి 1500 కడతాం. ఇక్కడే మాకు నెలకు మూడు వేలు అవుతున్నాయి. పాపం నాన్న ఒక్కరి కష్టార్జితం ముగ్గురు ఉంటున్నాం. మానేద్దాం అంటే డిగ్రీ చదివి మానేయమ్మ అంటున్నారు. మేము ఎలాగో చదువుకోలేదు. మీరైనా చదువుకోండి అంటారు. ఎందుకంటే మా పరమాని వారిలో ఆడపిల్లలు మొదటి ఎక్కువ చదువుతోంది నేనే. తర్వాత మా చెల్లి తను ఇంటర్ ఫస్ట్ ఇయర్. నేను డైలీ ఆటో కి వెళ్లి వస్తున్నాం. ఇంకా చదువుకి వస్తే అంటే కాలేజీకి వస్తే గవర్నమెంట్ అనే మాట కానీ ఎగ్జామ్ ఫీజు కాలేజీ ఫీజు అని డబ్బులు కట్టించుకుంటున్నారు. ప్రభుత్వం మంచిగా ఉంది అన్న మాటకే. ఏది సక్రమంగా లేదు .నా జీవితంలో ఇది తప్ప ఇంక కష్టాలు అంటూ ఏమీ లేవు.

నేను ఎప్పుడు కూడా ఉన్నది ఉన్నట్టే చెప్తాను. నా గురించి చాలా తక్కువ మందికి తెలుసు ఉంటుంది. ఇది చదువుతున్న వారికి నా జీవితం పూర్తిగా అర్థం అవుతుంది. ఇలా నా జీవితాన్ని మళ్లీ గుర్తు చేసి చిన్నప్పటి జ్ఞాపకాలు వెనక్కి తవ్వి నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చి నేను ఏంటో నాకు తెలియజేసిన తెలుగు మాస్టర్ Dr.GVR గారికి చాలా కృతజ్ఞతలు.**ఇదే నా జీవితం.... ఇదే నా ఆటోగ్రాఫ్....**

## నా లోపలి నా కథ

దానం ఆశ్రిత II బి.ఎస్సి BZC

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

హాయ్! నా పేరు ఆశ్రిత.బాగుంది కదా నా పేరు. మా తాతయ్యగారు పెట్టారు.నేను మార్చ్ నెలలో శీతకాలంకి వేసవి కాలంకి మధ్యలో పుట్టాను. రాత్రి 12 గంటల తర్వాత సమయంలోనే నేను మార్చ్ 11వ తేదీన పుట్టాను. నిజానికి చెప్పాలంటే పదవ తారీఖున పుట్టాలి మా అమ్మ తాతయ్య గారి దగ్గర చెప్పకుండా ఒక రోజు లేట్ చేసింది. నేను పుట్టిన తర్వాత మా తాతయ్య గారికి బాగా కలిసి వచ్చింది అంట. ఇక నా కుటుంబ విషయానికొస్తే కుటుంబంలో అమ్మ నాన్న అన్నయ్య నేను ఉంటాము. అందరం కలిసి తింటాం. కలిసి ఉంటాం. చాలా మంచి స్నేహితులం.అన్ని విషయాలు చెప్పుకుంటం. చిన్నప్పటి నుంచి నన్ను అందరూ చాలా గారాబంగా చూసుకుంటున్నారు. ఇంకా స్కూల్ కి వెళ్ళ వలసిన సమయం వచ్చింది. మొదటి రోజు బడికి వెళ్ళినప్పుడు బిస్కెట్లు పంచాము స్కూల్ పిల్లలందరికీ. స్కూల్లో చాలా సందడిగా ఉండేది. చదువుకునేవాళ్ళం అన్నివిషయాల్లో పాల్గొనేవాళ్లం .

హై స్కూల్ లో కి వచ్చేశాను. ఆరవ తరగతి లో జాయిన్ అయ్యాను. మొత్తం స్నేహితులు అందరూ ఒకే క్లాస్ లో ఉన్నాము. ఇక్కడి నుండి పోటీలు. ఒకసారి ఆరో తరగతిలో ఉన్నప్పుడు మా హిందీ టీచర్ నన్ను కొట్టారు. నేను ఏడుస్తున్నాను. మా అన్నయ్య వాళ్ళ స్నేహితులు నేను ఏడవడం చూసి ఏమైందో అని మా అన్నయ్య కి చెప్పారు . మా ఫ్రెండ్స్ ద్వారా విషయం తెలుసుకున్న వెంటనే H.M దగ్గరికి వెళ్లి పోయాడు. జరిగిందంతా చెప్పి చాలా పెద్ద గొడవ చేశాడు. సారీ చెప్పే వరకు వదల్లేదు. హిందీ మేడంనీ అది మరిచిపోలేదు ఇంకా. అప్పటినుండి హిందీ మేడం గారికి నేను అన్న మా అన్నయ్య నా ఇష్టం పెరిగింది. ఇదేంటి గొడవ జరిగింది. ఇష్టం పెరిగింది అనుకుంటున్నారా? అక్కడ నా తప్పు లేకుండా మేడం కొట్టింది. ఆవిడ తప్పు తెలుసుకుని నా కోసం మా అన్నయ్య గొడవపడ్డడం ఆవిడకు నచ్చింది. ఇది నాకు జీవితంలో మర్చిపోలేని సంఘటన. మా స్కూల్లో మా టీచర్లు ఉన్నారు. మాకు బాగా అర్థమయ్యేలా చెప్పేవారు.

ఒకసారి వేసవికాలం సెలవలకి మా పెదనాన్నగారి ఊరికి వెళ్ళాను. చాలా దూర ప్రయాణం అక్కడే పది రోజులు ఉన్నాను. మా అక్క రోజు ఒక పెద్ద పుస్తకంలో ఏదో రాస్తూ ఉండేది. చూద్దాం అంటే ఎవరికీ చూపించదు. నాకు అది ఏంటో తెలుసుకోవాలని చాలా ఆసక్తి ఉండేది. ఒక రోజు అక్క లేనప్పుడు ఆ పుస్తకం తెరిచి చూస్తే ఏ యే రోజుల్లో ఏం జరిగింది అన్ని విషయాలు రాస్తూ ఉండేది. నాకు అర్థం కాలేదు. అప్పుడే నేను చిన్న పిల్లని కదా అని అక్క నువ్వు అడిగితే ఏంటి అక్క ఇది అని అప్పుడు మా అక్క తన డైరీ అని అంది.అన్ని విషయాలు మన మనసులోని విషయాలు అన్నీ దీనిలో రాసుకుంటారు అని చెప్పింది. అప్పుడు నుండి నాకు రాయాలనిపించలేదు. రాయలేదు. కానీ డైరీ ఎందుకు రాస్తారు అనే విషయం మాత్రం అర్థమైంది.

మా కుటుంబంలో నన్ను ఎప్పుడూ ఎక్కడికీ వెళ్ళకుండా ఆపలేదు . ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి పంపే వారు కాదు. కాబట్టి ఏం బాధ లేకుండా చిన్నప్పటినుండి రోజులు గడిచిపోయాయి. ఇప్పుడే ఇంటర్లో ఏ గ్రూప్ తీసుకోవాలి ఏ కాలేజీలో జాయిన్ అవ్వాలి అనే విషయం గురించి చర్చలు. చిన్నప్పటినుంచి BI.P.C.ఇష్టం లేదు. ఎందుకంటే బైపిసి చదువుతే డాక్టర్ అవ్వాలి అన్నారు. అందుకే నేను అసలు బైపిసి తీసుకోను అని చెప్పాను. కానీ అలాంటివి ఏమీ లేవు. సంతోషంగా ఉన్నాను.

మొదటి సంవత్సరం పరీక్షలు అన్నీ బాగానే రాసాను. కానీ కెమిస్ట్రీ ఫెయిల్ అయ్యాను. మళ్ళీ రాసాను కానీ ఫైలయ్యాను. ఏంటి ఇలా అవుతుందని చాలా బాధపడ్డాను. రెండు సంవత్సరాల్లో కూడా కెమిస్ట్రీ ఫెయిల్ అయినాను. ఈ సారి చాలా ఏడ్చాను. అయినా సరే మా ఫ్రెండ్స్ దగ్గర మెటీరియల్స్ తీసుకుని చదివితే ఏదో ఒకలాగా కెమిస్ట్రీ ఇంటర్ పూర్తిచేశాను. ఇంటర్ రెండవ సంవత్సరం అంతా నా హృదయంలో నేను చాలా బాధపడ్డాను. ఏవేవో ఆలోచనలతో మనసు నిండిపోయింది. చాలా ఆలోచనలు వచ్చేవి . ఎవరితో చెప్పుకోవాలో తెలిసేది కాదు . నా బాధలు చెప్పడానికి ఎవరూ లేరు అనిపించేది . ఒంటరిగా ఉండే దాన్ని . ఎందుకు అని అడిగినా చెప్పలేకపోయాదాన్ని. కానీ ఇంటర్ పూర్తి చేశాక మనసు తేలిక అయింది.

నేను ఇంటర్ చదువుతున్నప్పుడు మా గ్రామంలో చేపలు చెరువులు తవ్వడానికి రైతులు నిర్మించుకున్నారు. కానీ చెరువులు తాగడానికి మంచినీళ్లు ఉండవు. నీరు పాడైపోతుంది. దాన్ని ఎలాగైనా అడ్డుకోవాలని ధర్నాలు చేశారు. కానీ మనసుకు నచ్చినట్లు మా కుటుంబంలో కొంతమంది పాల్గొంటే వాళ్ళమీద కేసులు పెట్టారు. దాదాపు మూడు సంవత్సరాలు మా అమ్మ కూడా ఉన్నారు. కానీ ఏం బాధ పడలేదు . మంచి కార్యం కోసమే కదా గెలుస్తుంది అన్న ధైర్యంతో ఉన్నారు. కోర్టులో జడ్జి తీర్పు మాత్రం ఇవ్వడంలేదు. చెరువులు తప్పకుండా ఆపేసారు. చివరి రోజు తీర్పుకు వెళ్లారు. చాలా కంగారుగా ఉన్నారు. అందరూ వచ్చారు. మొత్తం అంతా విని న్యాయపోరాటం చేశారని మెచ్చుకొని కేసు కొట్టేశారు.

ఇంటర్ అయ్యాక సెలవుల్లో వంట కూడా నేర్చుకున్నాను. చక్కగా చేస్తాను. మా పేరంట్స్ నాకు ఇచ్చిన స్వేచ్ఛను చక్కగా ఆస్వాదిస్తున్నాను. వాళ్లు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నేను ఎప్పుడూ నిలబెట్టుకుంటాను. నాకు తెలిసిన వాళ్లు కొంతమంది జాబ్ చేస్తూ చదువుకుంటున్నారు. వాళ్లను చూసి నాకు కోరిక పుట్టింది. మా గ్రామంలో సచివాలయంలో వాలంటీర్ పోస్ట్ ఖాళీగా ఉందని తెలిసింది. నేను దానికి అప్లై చేశాను. నాకు జాబ్ వచ్చింది. ఇప్పుడు వాలంటీర్ జాబ్ చేసుకుంటూ డిగ్రీ చదువుతున్నాను. నాకు నా కల నెరవేరింది. నా కోరిక జాబ్ చేస్తూ చదువుకోవాలని. చాలా సంతోషిస్తున్నాను నా కుటుంబం లో కూడా అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారు . నా మనసులోని మాటను ఇలా రాస్తుంటే చాలా ప్రశాంతముగా ఉంది. ఎవరికో చెప్పుకున్నట్లు ఉంది .

నా ఈ చిన్న ప్రయాణంలో ఎంతోమందిని స్నేహితులు మా ఈ చిన్ని ప్రయత్నం లో ఎంతో మంది కలిసి ఎంతో మంది స్నేహితులను కలిశాను. కానీ ఎవరూ నాకు దగ్గర కాలేకపోయారు. కలిసి చదువుకున్న స్నేహితులు నన్ను అర్థం చేసుకోలేదు. మంచి స్నేహితులు ఒక్కరు కూడా లేరు అని అనుకుంటున్న సమయంలో ఒకరు కలిశారు అనుకోని విధంగా ఊహించని విధంగా మంచి మిత్రుడు దొరికాడు. అన్ని విషయాలు మంచి చెడు అన్ని చక్కగా చెప్తున్నాడు. నాకేమన్నా బాధ వస్తే నన్ను నవ్విస్తాడు. నేను ఏమన్నా తడబడుతుంటే నాకు అర్థమయ్యేలా చెప్తాడు . అన్నిటికన్నా నన్ను బాగా నవ్విస్తాడు. ఎంత బాధలో ఉన్నా అతను ఒక మాట మాట్లాడితే వెంటనే నాకు నవ్వొచ్చేస్తుంది . ఇలాంటి స్నేహితులు దొరకడం నా అదృష్టం అని చెప్పుకోవాలి.

ఈ వయసులో ఎవరైనా అబ్బాయి తో మాట్లాడితే మరో విధంగా అనుకుంటారు. కానీ అలా కాదు కదా . మేము మంచి స్నేహితులం. మా స్నేహం ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. డిగ్రీలో జాయిన్ అయ్యాక ఇండియాలో కరోనా వ్యాధి వచ్చింది. ఇది మొత్తం రాష్ట్రాలన్నీ చుట్టుకుంటూ వచ్చేసింది. దీని వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. మా కాలేజీలో ని కెమిస్ట్రీ సార్ చనిపోయారు. ఆయనకు చిన్న వయసు చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. చాలా బాధేసింది . ఏది ఏమైనా ఒక కథ రాయడం అనేది చాలా నచ్చింది, నా జీవితంలో జరిగిన చిన్న చిన్న విషయాలను మళ్ళీ గుర్తు చేసుకున్నాను, చదివినందుకు ధన్యవాదాలు. మీ ఆశ్రిత.

## నలిగిన నా ఆత్మకథ

**సరోజ II బి.ఎస్సి BZC**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా**

నా పేరు **సరోజ.** మాది మధ్య తరగతి కుటుంబం. అర్ధవరం అనే గ్రామంలో జన్మించాను. అమ్మ ప్రమీల కుమారి. నాన్న సామేలు. పెళ్లి అయిన సంవత్సరం తర్వాత ఒకరికొకరు అర్థం చేసుకుని ఒకరి అభిప్రాయాల ఒకరు తెలుసుకుంటూ వాటిని గౌరవిస్తూ మంచి స్నేహితులుగా ఒకరికొకరు సహాయ పడుతూ చనువును పెంచుకుంటూ ప్రేమగా ఉంటూ వాళ్ళ దాంపత్య జీవితం కొనసాగిస్తున్నారు. అమ్మ ఇంటిని బాధ్యతగా చూసుకుంటూ అన్ని పనులు చేసుకుంటూ గౌరవిస్తూ వాళ్లని ప్రేమగా చూసుకుంటూ ఉంటుంది. పుట్టింట్లో ఉన్నప్పుడు అనుకోగా మర్యాదగా మంచిగా మెట్టినింట్లో ఎలా నడుచుకోవాలో ఎలా బాధ్యతగా చూసుకోవాలని మా అమ్మ నేర్చుకుంటూ ఇంటి గౌరవాన్ని పెంచుతూ అత్తమామలు గౌరవాన్ని నిలబెడుతూ వచ్చింది మా అమ్మ.

మా నాన్న కష్టపడి రాత్రనకా పగలనకా బయట పనులు పూర్తి చేసుకుని ఇంటికి వస్తాడు. మా నాన్న వచ్చేసరికి ఇంటి పనులు పూర్తి చేసుకుంటూ నాన్న అని ప్రేమగా చూసుకుంటూ ఉంటుంది. అమ్మానాన్నల కష్టసుఖాలను ఒకరికొకరు చెప్పుకొని, వాటిని ఎలా పరిష్కరించుకోవాలో ఆ సమస్యల నుండి ఎలా బయటకు రావాలి అని ఆలోచించుకుంటూ ఉంటారు. కొన్ని రోజుల తర్వాత అమ్మ అని పిలిచి కోవాలని ప్రతి తల్లికి ఉంటుంది . అలాగే మా అమ్మ కూడా ఆశ పుట్టింది. కొన్ని నెలల తర్వాత ఆమె గర్భవతి అయిందని మొదటి సంతానం మా అక్క . రెండవది నేను . మూడవది తమ్ముడు. నేను మా అమ్మ గర్భంలో పిండం గా ఉన్నప్పుడు ఆ పిండం ఎదిగే శిశువుగా మారుతూ ఉంటుంది. నేను మా అమ్మ కడుపులో చూడండి మీ కూతురు ఎలా తన్నుతూ ఉందని చూపిస్తే నాన్న చాలా ఆనందపడేవాడట. తసంతోషంతో పులకరించాడు మా నాన్న.

తొమ్మిది నెలలపాటు ఆ చిన్న గర్భంలో ఉన్న అమ్మకు నచ్చిన పాటలు వింటూ ఆహారం సమృద్ధిగా తింటూ ఉండేదాన్ని మధ్యమధ్యలో మా అమ్మ రెండు వారాలకు ఒకసారి చెకప్ చేయించుకుంటూ బిడ్డ ఎదుగుదల ఎలా ఉన్నది ఆరోగ్యంగా ఉందా లేదా అని చూసుకుంటూ డాక్టర్లు చెప్పిన జాగ్రత్తలు పాటిస్తూ ఉంటుంది. నెలలు పూర్తయిన తరువాత అమ్మకి నొప్పి రావడం జరిగింది అంట. ఆ సమయంలో మా నాన్నకి ఫోన్ చేసిమా అమ్మను హాస్పిటల్లో జాయిన్ చేశారు . ఒకవైపు మన కొడుకు పుడతాడు. ఆడపిల్ల పుడుతుందని చాలా టెన్షన్ గా అటు ఇటు తిరుగుతూ ఉన్నాడు అంట. మరోవైపు నొప్పులు బరిస్తూ ఉందంట. నేను కడుపులో ఉండగా ఆ సమయంలో వచ్చింది అని శబ్దం ఎవరిది అని అనుకుంటున్నారు. అది నేనే డాక్టర్లు బయటకి వచ్చి నీకు ఆడపిల్ల పుట్టిందన్న విషయం చెప్పారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. మీరు లోపలికి వెళ్ళి చూడవచ్చని డాక్టర్లు చెప్పారు. మా నాన్న లోపలికి వచ్చి నన్ను చూసి ఎంతో సంతోషంతో నన్ను హత్తుకుంటూ ఉన్నారు.

2006 సంవత్సరంలో చిన్నప్పుడు ఆడుకున్న మూడు సంవత్సరాల తర్వాత నేను కళ్ళు తిరిగి పడిపోయినాను. అది చూసి మా అమ్మ నాన్న ఆశ్రమం హాస్పిటల్లో జాయిన్ చేశారు. డాక్టర్లు చెప్పిన విషయం ఏమిటంటే మీ పాపకు మెదడులో కంతులు అనేవి ఉన్నాయి. ట్రీట్మెంట్ చేయకపోతే మీ పాప బతకదని అని చెప్పారు . ఆ మాట వినగానే మా అమ్మ స్పృహతప్పి పడిపోయింది అంట. అది ఏమిటి డాక్టర్ చిన్న వయసులోనే మా పాపకి బ్రెయిన్ ట్యూమర్ ఏంటి అని అడగడం పెట్టిందంట . మీరు ట్రీట్మెంట్ కి రెండు లక్షలు కట్టాలి అని చెప్పారు డాక్టర్లు. అంత డబ్బు ఎలా కట్టాలో అని ఆలోచించుకుంటూ బాధపడుతూ ఉన్నారు మా తల్లిదండ్రులు. డబ్బులు కట్టిన తరువాత మళ్లీ రెండోసారి నోట్లో నుండి నురుగు కారుతూ కాళ్లు చేతులు కొట్టుకుంటూ ఫిట్స్ అనేది నాకు వచ్చింది.

మా అమ్మకి కాళ్ళు చేతులు ఆడలేదు .ఆ సమయంలో మా నాన్న కూడా లేరు. మా అమ్మ దగ్గర ఉన్న వస్తువుల్ని పెట్టినా ఏమి ప్రయోజనం. మీరు చివరికి తాళం చెవులు చేతి లో పెడితే కాళ్లు చేతులు కొట్టుకోవడం ఆగిపోయాయి. ఆ తర్వాత ఆశ్రమం ఒక హాస్పిటల్లో జాయిన్ చేశారు. మా అమ్మ మాత్రం నా బిడ్డకు ఏమీ కాకపోతే నీ సేవకు నా బిడ్డను ఇస్తానని ప్రార్థన చేస్తే అప్పుడు బ్రతికానట. అప్పటినుండి నన్ను చాలా జాగ్రత్తగా చూసుకుంటూ వచ్చారు డాక్టర్లు. మీ పాపకి ఏ ప్రమాదం లేదు . మెడిసిన్ రాసిస్తాను. అది ప్రతిరోజు వాడాలని చెప్పారంట. మా అమ్మ నాన్న కంటికి రెప్పలా కాపాడుకుంటా మందుల్ని ఇచ్చేది. ఏంటి అమ్మ నాకు మందులు ఇస్తున్నావా అని అంటే నీకు నీరసంగా ఉందని నాకు అబద్ధం చెప్పి నాకు మందులు వేసేది. అలా ఇప్పటి దాకా నాకు ఆరోగ్యం లేదు కానీ బాగా తల తిరగడం ముఖం మీద మొటిమలు అనేవి ఉన్నాయి. ఇంత చిన్న వయసులో ట్రీట్మెంట్ చేయకూడదు. మీ పాప ఎదిగినంత వరకు ఆయింట్మెంట్ రాసిస్తాను ప్రతిరోజు రాయాలి అని చెప్పారు.

2009 లో అద్దవరం గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్లో జాయిన్ అయ్యాను . ఎలిమెంటరీ స్కూల్లో నాకు మంచి స్నేహితులు పరిచయమయ్యారు. సరదాగా ఆటోలో ఆడుకుంటూ చదువుకుంటూ ఉండేదాన్ని. ఎలిమెంటరీ అభ్యాసం 2009 నుంచి 2014 వరకు పూర్తి చేశాను. 2019 నుండి 2020 మధ్యన శ్రీ చింతలపాటి బాబు రాజు జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ అభ్యాసం పూర్తి చేశాను. ప్రస్తుతం 2020 నుండి 2022 గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు డిగ్రీలో బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్నాను. ప్రస్తుతం నా ఆరోగ్యం బాగానే ఉంది. దేవుని కృపతో గత నాలుగు సంవత్సరాలుగా బైబిల్ కాలేజీలో చేరి ట్రైనింగ్ క్లాసులు తీసుకుంటున్నాను. ఒకవైపు చదువుకుంటూ మరోపక్క సేవ చేయాలనేది నాకు కోరిక . అలా ఇది నా ఆత్మ కథ నాలుగు సంవత్సరాలుగా బైబిల్ కాలేజ్ లో చేరి ట్రైనింగ్ క్లాసులు తీసుకుంటున్నాను . ఒకవైపు చదువుకుంటూ మరో పక్క సేవ చేయాలి అనేది నాకు కల. ఇది నా ఆత్మ కథ.

## నేను...నా పయనం...

చిట్టూరితేజ II బి.ఎస్సి BZC ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా

నేను అనే నా గురించి తెలుసుకోవాలంటే నేను ఎవరు? నేను ఎక్కడ పుట్టాను? నా తల్లిదండ్రులు ఎవరు? నా జన్మస్థలం ఏది? అనేవి తెలుసుకోవాలి కదా! నేను చిన్న పల్లెటూరు అయిన గణప వరం అనే గ్రామంలో నివసిస్తున్న. నా జననం గురించి చెప్పాలంటే నేను ఒకప్పుడు ఒక పూరి గుడిసె లో ఒక చిన్న ఇరుకు గదిలో సంసారాన్ని సాగిస్తూ ఉండే చిట్టూరి పెద్ద నర్సింహులు చిట్టూరి దయామని దంపతులకు లేకలేక పుట్టిన మొదటి కుమార్తెని. మా అమ్మా నాన్నకు పెళ్లి అయిన నాలుగు సంవత్సరాల వరకు మా అమ్మకి పిల్లలు లేరంట. మా అమ్మని అందరూ పిల్లలు లేరు పెళ్లి అయిన ఇన్ని సంవత్సరాలు అయినా పిల్లలు లేరు అని నానా మాటలు అనేవారంట. మా అమ్మ చాలా బాధ పడింది. పిల్లలు పుట్టాలని మా అమ్మానాన్న చాలా హాస్పిటల్ తిరిగారు అంట చర్చలు విజయవాడ కొండ మరియమ్మ చర్చికి లాంటివి కూడా చాలా తిరిగారు అంట. ఆ దేవుడి దయతో వాళ్ల పెళ్లైన ఐదో సంవత్సరములో నేను మా అమ్మ కడుపులో పడ్డాను.

నెలలు గడుస్తున్నాయి. చిన్న కడుపులో పెరుగుతున్నప్పుడు కూడా మా అమ్మకి నొప్పులు విపరీతంగా వచ్చాయంట. అయినా నేను న్యాచురల్ డెలివరీ బేబీని. ఎందుకంటే మా అమ్మ నన్ను మా అమ్మమ్మ ఇంట్లోనే కన్నది అంట. మా అమ్మ నన్ను కనడానికి ఎంత కష్టం అనుభవించిందో అంతకన్నా రెట్టింపు ఆనందం కలిగిందట. మా నాన్న కూడా మా అమ్మ డెలివరీ జరిగే గది దగ్గర అటూ ఇటూ టెన్షన్ లో నా గురించి వెయిట్ చేస్తూ ఉన్నారంట. అన్నట్టు నా డేట్ అఫ్ బర్త్ గురించి చెప్పలేదు కదా సెప్టెంబర్ 19 2004. మా అమ్మ కడుపు నుంచి నేను బయటకు వచ్చాను. మా అమ్మానాన్న చెప్పలేనంత ఆనందం. ఎందుకంటే లేకలేక పుట్టానని . వారికి నాలుగు సంవత్సరాల నుండి ఉన్న బాధ నేను పుట్టిన తర్వాత నా చిరునవ్వు చూశాక వారు ఆ బాధ అంతా మర్చిపోయారు అంట. ఇవన్నీ చెప్తుంటే నేను పుట్టకముందు జరిగిన సంగతులు గురించి నాకు ఎలా తెలుసు అని సందేహం మీకు వచ్చింది కదా. అది నేను పెద్దయిన తర్వాత మా అమ్మగారు నాకు చెప్పారు.

మా అమ్మమ్మ వాళ్ళ ఇంటి దగ్గర నుంచి ఆరు నెలలు తర్వాత నుండి మా స్వగృహానికి వచ్చేసాము. మొదట్లో చెప్పానుగా మాది చిన్నపూరి గుడిసే అని కరెంటు కూడా సరిగ్గా ఉండేది కాదు. మా ఇంట్లో మా నాన్నగారు ఒక చిన్నసన్నకారు రైతు. నేను ఒక రైతు బిడ్డను. రైతు స్థితి తెలిసిందేగా. మా నాన్నగారి వాళ్ళ నాన్నగారు చిన్నప్పుడు అంటే మా నాన్న చిన్న వయసులోనే చనిపోయారట. అప్పటి నుంచి మా నాన్న చాలా కష్టపడ్డారు. రోజు పొలం వెళ్లి వచ్చే వారు. చెప్పాగా చిన్నప్పుడు మా ఇంట్లో కరెంటు కూడా ఉండేది కాదని. మా నాన్న రోజంతా పనిచేసి వచ్చిన నేను రాత్రిపూట కరెంటు లేకపోవడంతో పడుకోకపోతే మా నాన్న తన భుజాల పైన వేసుకుని నన్ను ఆడిస్తూ తన పొద్దుటి నుంచి పడిన కష్టమంతా నా చిరునవ్వు చూసి మర్చిపోయావారంట. అలా మా నాన్నగారు భుజంపైన ఆడుకుంటూ పడుకునే దాన్ని అంట.

నన్ను కన్నది మా అమ్మ అయినా మా నాన్న పెడితే అన్నం తినే దాన్ని అంట. ఇంకా అన్ని మా నాన్న చేస్తేనే చేయించుకునే దాన్ని అంట. అందుకే మా అమ్మ ఇప్పటికీ నువ్వు మీ నాన్న కుట్టివి అని అంటుంది. నాకు అలా ఒక సంవత్సరం వచ్చింది. నాన్న పుట్టిన రోజు చాలా బాగా జరుపుకుందాం అనుకున్నారు. నేను పుట్టిన తర్వాత మాకు బాగా కలిసి వచ్చింది అంట. అయినా లేక లేక పుట్టాను. అందులోనూ మా నాన్నకి ఆడపిల్ల అంటే చాలా ఇష్టం . అలా నా మొదటి పుట్టినరోజు జరపడానికి నాకు బట్టలు చెప్పులు చాక్లెట్స్కేక్స్ అన్ని తెచ్చారు. కానీ నాకు మొదటి పుట్టినరోజు జరుపుకోవాలని రాసి లేదు అనుకుంటా ఎందుకంటే నా పుట్టిన రోజుకి ఒక రోజు ముందు రోజు మా నాన్నమ్మ చనిపోయారు.

మా నాన్న కి నేను అంటే చాలా ఇష్టం. కానీ నా పుట్టిన రోజు ముందే చనిపోయింది . మా నాన్నకి వాళ్ళ అమ్మగారు అంటే చాలా ఇష్టం. మా నాన్న ఇంక వాళ్ళ అమ్మని నాలో చూసుకుంటాడు . నన్ను నా పేరుతో లేకుండా అమ్మా అని పిలుస్తాడు. మా అమ్మ నన్ను చిన్న తల్లి పిలుస్తోంది. మాది పెద్ద కుటుంబం. పెద్దమ్మలు పెదనాన్నలు అన్నయ్యలు వదినలు అందరూ కలిసి ఉండేవాళ్ళం. మా అన్నయ్యలు అందరి కంటే నేను చిన్నదాన్ని. చెప్పడం మర్చిపోయా. నా తర్వాత మళ్లీ నాలుగు సంవత్సరాలకు నాకు ఒక చిన్ని తమ్ముడు పుట్టాడు. మా తమ్ముడు కూడా నేచురల్ బేబీనే. అందరికీ మేము అంటే చాలా ఇష్టం. మా అన్న వాళ్ళ అక్క వాళ్ళు కన్నా మేము చిన్నవాళ్ళం. కదా మమ్మల్ని అడిగితే ఎత్తుకుంటే ఉండేవారు. తర్వాత మా పెద్దనాన్న వాళ్ళు వేరే ఊరు నివసించడానికి వెళ్ళిపోయారు మేము ఇంకా మాతో ఉన్న ఇద్దరు పెద్ద నాన్న వాళ్లు గణపవరం లోనే ఉంటున్నాము.

మా ఇంటి గురించి చెప్పాలంటే తాటాకులతో చిన్న పూరి గుడిసె మాది. ఆ ఇంటిలో మా పరిస్థితి ఎలా ఉండేది అంటే రైతు ఎలా వర్షం ఎప్పుడు పడుతుందో పంట నాశనం అవుతుందో అని ఎలా భయపడతాడు . అలానే ఎక్కువ వర్షం వస్తే మా ఇల్లు కూడా అలానే వర్షం పైన ఇంట్లోకి వచ్చేది. వర్షం వచ్చినప్పుడు పాపం మా అమ్మ నాన్నకి నిద్ర ఉండేది కాదు. ఇల్లు చూస్తే వర్షం మేము చిన్న పిల్లలం. మమ్మల్ని పడుకోబెట్టి వాళ్ళు మాత్రం నిద్రలేని రోజులు ఎన్నో గడిపారు. నిద్ర లేకపోయినా మళ్లీ పొద్దున్నే పనికివెళ్ళిపోయేవారు. ఒక రోజు కూడా రెక్కాడితే డొక్కాడని పరిస్థితులు కూడా మా అమ్మ నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని ఎటువంటి కష్టం లేకుండా పెంచుతూ వచ్చారు.

**నా స్కూల్ అబ్యాసం** :ముందు అందరూ చదువు చెప్పాలంటే స్కూల్ కన్నా ముందు అంగన్వాడి నుండి మొదలు పెట్టాలి మా అమ్మ నాన్న పనికి వెళ్లే వారు నన్ను మా అమ్మ మంచిగా రెండుజడలు పౌడర్ రాసి రెడీ చేసి ఉంచేది. మాకు అంగన్వాడీ కూడా దగ్గరే అంగన్వాడీ మేడమ్ ఏ వచ్చి రోజు తీసుకెళ్లేవారు శుభ్రంగా వెళ్లి అక్కడ పెట్టి ఉప్మా మంచిగా తిని కొంచెంసేపు మేడం చెప్పేది వినికొంతసేపటికి పడుకునే వాళ్ళం మూడవ టైం కి మళ్లీ ఇంటి దగ్గరికి వచ్చేదాన్ని అలా ఒక సంవత్సరం మాత్రమే అంగన్వాడికి వెళ్ళా తర్వాత నన్ను కాన్వెంట్లో జాయిన్ చేశారు అదే నర్సరీలో జాయిన్ అయిన జాయిన్ ఎంతైనా అంగన్వాడినే బెస్ట్ కాన్వెంట్ కంటే కాన్వెంట్ లో చిన్నప్పటినుంచి చదువు చదువు అంటూనే ఉంటాడు అలా రెండు సంవత్సరాలు గురజాడ కాన్వెంట్ గణపవరంలో చదివాను

తర్వాత మా అమ్మ నాకు ఆరు సంవత్సరాలు ఉన్నప్పుడే కువైట్ వెళ్ళిపోయారు. నేను మా తమ్ముడు మా అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయాను అక్కడ మళ్ళీ కాన్వెంట్ లో జాయిన్ చేశారు నేను మా నాన్న ని మా ఊరిని చాలా మిస్ అయ్యేదాన్ని చాలా ఏడ్చేదాన్ని రోజు ఆటోలో స్కూల్ కి వెళ్ళే వాళ్ళం అక్కడ మంచి ఫ్రెండ్స్ దొరికారు కుమారి లక్ష్మీ తేజ ఇంకా చాలామంది అందరిలో వీళ్ళు ముగ్గురు నాకు బాగా క్లోజ్ కుమారి కి నేను అంటే చాలా ఇష్టం డైలీ నా గురించి స్నాక్స్ కూడా తెచ్చేది అలా డైలీ ఆటోలో వెళుతూ ఉండేవాళ్ళం. కాన్వెంట్ మా ప్రిన్సిపాల్ మేడం సార్ కూడా బాగా మాట్లాడే వారు మా స్కూల్లో ఆడుకోవడానికి అప్పడం చిన్న జాయింట్ విల్ ఉండేవి లాస్ట్ ఒక గంట ఆడుకోవడానికి సమయం ధరణి స్కూల్లో చదువుకున్న మూడు సంవత్సరాల తర్వాత మా అమ్మ కువైట్ నుంచి వచ్చింది నేను మా తమ్ముడు మా ఊరు వెళ్ళిపోయాము నన్ను మళ్ళీ మా గణపవరంలో గురజాడ ఫస్ట్ క్లాస్ జాయిన్ చేశారు నాకు కూడా కాన్వెంట్ దగ్గర రోజు మా అమ్మ స్కూల్ కి తీసుకు వెళ్ళేది నాకు డైలీస్నాక్స్ఇచ్చేది ఈ రోజు స్కూల్ కి వెళ్లడం బాగా బోర్ ఎందుకంటే అసలేకాన్వెంట్ గురించి రోజు అన్ని వర్క్ ఇచ్చేవారో అవన్నీ చేయకపోతే పనిష్మెంట్ మళ్ళీ కొట్టేవారు టార్చర్ రా బాబు అనిపించేది.

ఒకరోజు మా ఫ్రెండ్స్ తో కలిసి మేము కామెంట్ కి వెళ్ళే దారిలో ఉండే చర్చ్ లోకి వెళ్లి దాకున్నాము. కరెక్టుగా స్కూల్ టైం కి వెళ్లి మాకు ఇచ్చిన లంచ్ బాక్స్ మధ్యాహ్నం తినేసి, నాకు ఇచ్చిన పాకెట్ మనీ తో స్నాక్స్ కొనుక్కొని తినేసి, అక్కడే

ఆడుకునే వెళ్ళేవాళ్ళం అలా మూడు రోజుల పాటు అలా ముచ్చటగా సాగింది. అలా నాలుగో రోజు కూడా అలా దాక్కున్నాను కానీ ఆ రోజు మా ఫ్రెండ్ వాళ్ళ తమ్ముడు చూసి మా అమ్మ నాన్న తో చెప్పాడు. ఆ రోజు మా అమ్మ నాన్న కొట్టిన దెబ్బలు ఎప్పటికీ మర్చిపోలేను . అదెబ్బలకి నేనెప్పుడూ ఇప్పటివరకు స్కూల్ మానలేదు. ఇలాంటి పనులు చేస్తే కాన్వెంట్ ఎందుకు చదివిస్తారు. మానిపించేశారు. గణపురంలో నెంబర్ వన్ స్కూల్ గవర్నమెంట్ స్కూల్లో జాయిన్ చేశారు. అక్కడ నాకు ఇద్దరు మంచి బెస్ట్ ఫ్రెండ్స్ దొరికారు. రాజి, ప్రియాంక మిగతా వాళ్ళు కూడా చాలా బాగా ఉండేవారు. ఇంకా చదువు విషయానికి వస్తే నేను బాగా చదివేదాన్ని. మా సార్ మేడమ్ కూడా చదవడానికి నన్నే పిలిచేవారు. వ్యాసరచన వ్యాకరణం లో కూడా బాగా బహుమతులు వచ్చేవి. క్లాస్ఫస్ట్కూడా వచ్చా. అప్పుడు మా ఎమ్మెల్యే గారు నాకు డిక్షనరీ ఇచ్చారు. ఆటలు కూడా బాగా ఆడుకునే వాళ్ళం. కబాడీ ఆడే వాళ్ళం. అప్పుడు దెబ్బ కూడా తగిలింది. మా అమ్మ హాస్పిటల్కి తీసుకు వెళ్ళింది. ఆ దెబ్బ ఇప్పటికీ ఉంది .ఆడుతూ పాడుతూ బడి ముగిసింది.

**హైస్కూల్లర్నీ :**హై స్కూల్ కి వచ్చేసామనే ఫీలింగ్ చాలా బాగా ఉండేది . కానీ భయం కూడా కొత్తగా ఉండేది. మా కంటే సీనియర్ చూసి చాలా భయం వేసేది . అలా వెళ్లినప్పుడు నాకు హై స్కూల్లోనా పక్కనే వచ్చి కూర్చుంది లీల ఫ్రెండ్. ఆ పరిచయం హైస్కూల్ అంతవరకు నాతోనే సాగింది. హై స్కూల్లో కూడా బాగా చదివేదాన్ని. ఆరవ తరగతిలో నాకు సైన్స్ లో 98 మార్క్స్ వచ్చాయి. తెలుగు మ్యాక్స్ అన్ని బాగా వచ్చాయి. మేడం బాగా మెచ్చుకున్నారు. నేను చాలా ఆనందపడ్డాను. నన్నులీడర్ గా కూడా పెట్టారు. అలా ఆరవ తరగతి అయిపోయింది. ఏడవ తరగతిలో బాగా చదువుకున్నాము. బాగా అల్లరి కూడా చేసే వాళ్ళం . అలా ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నాయి . ఇంకో మూడు రోజుల్లో ఎగ్జామ్స్ పెడతారని బాగా ప్రిపేర్ అయ్యాను కానీ మా మావయ్య కి యాక్సిడెంట్ జరిగింది . చూడడానికి మా నాన్న నేను మా తమ్ముడు బైక్ పైన వెళ్ళాము . వెళ్తున్నప్పుడు ఇంక మావయ్య వాళ్ళ కొంచెం దగ్గర ఉంది అనే లోపే నా చున్నీబైక్ లోకి వెళ్ళిపోయింది. నేను చూసుకోలేదు నేను పడిపోయాను. ఒక ఆటో చక్రం నా మీద నుంచి వెళ్ళిపోయింది అంట. మా నాన్న వాళ్ళు నేను పడిపోయి ఆటో నా మీద నుంచి వెళ్లి , వరకు కూడా నన్ను చూసుకోలేదంట . ఇదంతా కళ్ళు తెరిచి చూసేలోపు అయిపోయింది ., ఆరోజు అసలే ఆదివారం అక్కడ హాస్పిటల్స్ ఏమీ లేవు.

మా నాన్న నన్ను తన చేతులతో పట్టుకొని పాపం ఆ రోడ్డు అంతా పిచ్చివాడిలా తిరిగాడంట. అందరూ నేను చనిపోయానని చెప్పినా మా నాన్న నా కూతురికి ఏం కాలేదు. ఏం అవ్వదు అని నమ్మకంతోనే ఒక హాస్పిటల్ కి తీసుకు వెళ్ళాడు . వాళ్ళు భీమవరం తీసుకు వెళ్లండని పంపించేశారంట. అప్పటికే మా పెద్దనాన్న వాళ్లు వచ్చారు. భీమవరం వర్మ హాస్పిటల్ లో జాయిన్ చేశారంట. నాకు అప్పుడు చాలా దాహం వేసింది . అప్పుడు నేను దాహం అని దాహం అని అడిగాను. మాటలు నాకు ఎప్పటికీ గుర్తుంటాయి. హాస్పిటల్లో జాయిన్ చేశారు. మూడు లక్షలు కడితేనే గాని జాయిన్ చేసుకోమన్నారు. అప్పుడు అప్పుడు మూడు లక్షలు కట్టారు.

నన్ను బ్రతికించుకోవడానికి మా నాన్న అందరూ ఎంతో ప్రార్థనలు చేశారు. ఎందుకంటే ఆపరేషన్ చేసినా బ్రతికున్నానంటే గ్యారెంటీ లేదు నాకు కొంచెం మెలకువ వచ్చింది ఇదంతా ఒక కలలా నాకు అనిపించింది . నాకు అస్సలు ఇంజక్షన్ అంటేనే చాలా భయం. అప్పుడు నాకు ఆపరేషన్ చేసే ముందు మత్తు ఇంజక్షన్ ఇచ్చారు. అలా ఆపరేషన్ అయి వచ్చిన మూడు రోజులకు నాకు మెలకువ వచ్చింది అలా దేవుడి దయ వల్ల పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్న నన్ను చూసుకోవడానికి మా అమ్మ ఇక్కడ లేదు. కువైట్ లోఉంది. మా అమ్మమ్మ కి ఈ విషయం గురించి చెప్పలేదు. నాకు ఆపరేషన్ జరిగిన టైంలో చాలా రక్తం పోయింది. చాలా మంది స్టూడెంట్స్ మా బంధువులు కూడా చాలామంది రక్తం ఇచ్చారు . మా ఫ్రెండ్స్ కూడా నా కోసం మొత్తం డబ్బు కలెక్ట్ చేశారు. మా టీచర్ సార్లు కూడా నా కోసం సాయం చేశారు. నేను ఎప్పటికీ వాళ్ళకి

రుణపడి ఉంటాను. మూడు నెలలు మా అమ్మమ్మ వాళ్ళ ఇంటిదగ్గర ఉన్నాను. కొంచెం నేను రికవరీ అయ్యాను. మా ఇంటికి వచ్చేసాము. మళ్ళీ ఎనిమిదవ తరగతి 9వ తరగతి బాగా చదువుకున్న. మా ఫ్రెండ్స్ తో కూడా పరిచయం బాగా పెరిగింది. నాతో మా ఫ్రెండ్స్ బాయ్స్ గర్ల్స్ కూడా బాగా ఉండేవారు.

మా నాన్నగారు చాలా కష్టపడి మమ్మల్ని చదివించారు. మా గురించి రోజు మూడు పూటలా పనికి వెళ్లేవారు. మాకు ఏ లోటు లేకుండా చూసుకున్నారు ఏప్పుడు ఒకటి చెప్పుతో ఉంటారు మేము చదువుకోలేదు కాబట్టి ఇలా కష్టపడుతున్నాము మీరు మాలాగా కష్టపడకుండా ఉండాలంటే బాగా చదువుకోండి అని ఆ మాటలు వల్ల నాకు చదువు మీద బాగా ఇష్టం పెరిగింది టెన్త్ లో బాగా చదివి ఫస్ట్ రావాలిఅనుకున్న కానీ నాకు మళ్ళీ ఆక్సిడెంట్ అయింది ఈసారి బైక్ పై నుంచి కాదు బైక్ నేర్చుకుంటూ ఒకరోజు స్కూటీస్కిడ్పడిపోయాను. నిజం చెప్పాలంటే నాకు ఇప్పటికీ సైకిల్ కూడా సరిగ్గా రాదు అలాంటిది పెద్దవాతదిలాగా స్కూటీ పైన ఇద్దరు ఫ్రెండ్స్ ని ఎక్కించుకొని స్కూటీ మీద నుంచి పడి పోయాను అప్పుడు మళ్ళీ దెబ్బలు తగిలాయి అసలు ఎగ్జామ్స్ దగ్గరకు వస్తున్నాయి అని టెన్షన్ తో చాలా బాధపడేదాన్ని నాకు దెబ్బతలకితగిలింది దాని వల్ల ఎక్కువ చదివితే ఆ రోజంతా తలపోటు వచ్చేస్తది అలాగే మేడం సార్ ఇచ్చిన ధైర్యంతో అలా అన్ని ఎగ్జామ్స్ బాగా రాశాను కానీ ఒక ఎగ్జామ్ గురించి చాలా టెన్షన్ పెట్టుకున్నా ఆ సబ్జెక్ట్ అంటే నాకు చిన్నప్పటి నుంచి చాలా ఇష్టం కొంతకాలం తరువాత ఇష్టం భయం అయింది నాకు తెలిసి చాలా మందికి ఆ సబ్జెక్టు అంటే చాలా భయం ఉంటుంది అది ఏంటో తెలుసా చాలా మందికి భయపడే సబ్జెక్టు అనేటప్పుడు మ్యాథమెటిక్స్ అన్ని ఎగ్జామ్స్ ఒక ఒక లెక్క ఒక ఎగ్జామ్ ఒక లెక్క రిజల్ట్స్ వచ్చే వరకు చాలా భయపడే దాన్ని

ఆ టైం లో మా అమ్మ నాన్న నాకు బాగా సపోర్ట్ చేసి ధైర్యం చెప్పారు ఎట్టకేలకు రిజల్ట్స్ వచ్చేసాయి నేను ఆ దేవుడి దయ వల్ల క్లాస్ సెకండ్ వచ్చాను ఒక పక్కన హ్యాపీ ఒక పక్క బాధ ఫస్ట్ రావాలి అనుకున్న కానీ నాకు ఆరోగ్యం బాగా లేక చదవలేకపోయాను చాలా సంతోషం ఎంతో బాధతో ముగిసింది టెన్త్ క్లాస్ అయిపోయిన లాస్ట్ రోజు బాగా ఎంజాయ్ చేసాము మళ్లీ ఎవరు చదువుతారో ఎవరు చదవరు మళ్ళీ కలుస్తామో లేదో అని ఐదు సంవత్సరాలు కలిసి ఉండి ఒక్కసారి విడిపోవడం చాలా బాధగా ఉంటుంది ఆ రోజులు మళ్ళీ ఎప్పటికీ తిరిగి రావు అలాంటి స్నేహితులు కూడా మళ్ళీ అయిన వీలు దొరికినప్పుడు మా ఫ్రెండ్స్ కొంతమందికి బెదరవు తాము ఇప్పటికీ కూడా వాళ్లు ఫోన్లో టచ్ లో ఉంటారు చిన్నప్పుడు జరిగిన విషయాలు గుర్తు తెచ్చుకుంటే చాలా సంతోషంగా ఉంటుంది బెస్ట్ఫ్రెండ్స్ తో జరిగిన గొడవలు అల్లరి పనులు బహుమతులు పొగడ్తలు ఆటలు పాటలు అలకలు టీచర్స్ తో కామెడీ డైలాగ్ టీచర్ తో దెబ్బలు తినడం అలాంటి చాలా మెమొరీస్ తో మా బడి చదువు ముగిసింది

**ఇంటర్లైఫ్ :** టెన్త్ క్లాస్ అయిపోయింది. ఇప్పుడు ఇంటర్ కి వచ్చేసాము. పెద్ద వాళ్ళం అయిపోయాము. టెన్త్ క్లాస్ వరకు ఒంటెలకు గాడిదలకు లాగా ఒక పెద్ద బడికి వెళ్ళే వాళ్ళం. పుస్తకాలు పట్టుకుని కాలేజీ కి వెళ్తారు. అనే సినిమాలో చూపిస్తుంటే కాలేజీ అంటే అలానే ఉంటాది అనుకునేవాళ్లం . నేను మా ఊరిలో ఉండే గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ బైపిసి లో జాయిన్ అయ్యాను. నాకు చిన్నప్పటినుంచి డాక్టర్ అవ్వాలని కోరిక . చిన్నప్పుడు ఎవరడిగినా డాక్టర్ అవ్వాలని అనేదాన్ని. అందులోనే ఎవరైనా ఏం చదువుతున్నావు అని అడిగితే ఇంటర్లో అయితే ఎంపీసీ తర్వాత బైపిసి. టాప్ ఈ రెండు పేర్లుచెప్తేనే కొంచెం మంచి కామెంట్స్ వచ్చేవి . అందులోని ఎంపీసీలో మ్యాక్స్ ఉంటుంది. అది అంటే భయం బైపీసీలో ఉండదుగా .ఇంకా హ్యాపీ బాగా చదివిద్దాం అనుకున్నాను.

ఫస్ట్ రోజు కాలేజీ అంతా కొత్తగా మనుషులు ఎవరూ లేరు తెలీదు బ్యాక్ బెంచ్ ఈ కి వెళ్లి కూర్చున్నాను నాతో పాటు మా ఫ్రెండ్ కూడా తర్వాత జాయిన్ అయింది తర్వాత ఒక అమ్మాయి మాతోపాటు వచ్చి కూర్చుంది స్వాతి నేను ఇంకా కొంతమంది లాస్ట్ లో కూర్చునే వాళ్ళం మేము ఎంపీసీ వాళ్ళు ఒక రూమ్ లో కూర్చునే వాళ్ళం కానీ రోజులాగే మేము చేసే అల్లరి

చూసి నన్ను నా ఇద్దరు ఫ్రెండ్స్ ఫస్ట్ బెంచ్ లో కూర్చో పెట్టేసారు మేము ఫస్ట్ జాయిన్ అయినప్పుడు ఇంగ్లీష్ మీడియం తీసుకున్నాము కానీ మాకు అన్ని సబ్జెక్ట్ బాగానే చదివే వాళ్ళం మార్కులు  కూడా బాగా వచ్చాయి కానీ అదే హిస్టరీ కానీ అదే కెమిస్ట్రీ అది ఎంత చదివినా అసలు ఎక్కేది కాదు ఫెయిల్ అయిపోతానేమో అని భయమేసి తెలుగు మీడియం లోకి వెళ్లి పోయాము అప్పటినుంచి అది కూడా బాగా అర్థం చేసుకుని బాగా చదివేవాళ్ళం.

నేను స్వాతి శ్యామల ఒక బెంచ్బాగా ఉండేవాళ్ళం.  బెస్ట్ ఫ్రెండ్స్ గా మారిపోయాము. ఇంకా దుర్గా వసంత మౌనిక శరణ్య కూడా మాతో బాగా ఉండేవారు.  ఎంపీసీలో రూపా దీపికా వాళ్లు కూడా మంచి ఫ్రెండ్స్. బైపిసి అంటేనే అమ్మాయిలు ఎక్కువ.  అబ్బాయిలు తక్కువగా ఉండేవాళ్లు.  అలాగే అమ్మాయిలు 18 మంది.  మా క్లాస్ బాయ్స్ ఇద్దరే ఇద్దరు.  చాలా బాగా మాట్లాడుతు మమ్మల్ని ఆటపట్టిస్తూ ఉండేవాళ్ళు.  చూస్తే చూస్తే ఫస్టియర్ పబ్లిక్ ఎగ్జామ్స్ వచ్చేసాయి.  ఎగ్జామ్స్ బాగా రాశారు. కానీ కెమిస్ట్రీ సరిగ్గా అర్థం కాక సరిగా చెప్పలేకపోవడం తెలియదు కానీ నా జీవితంలో ఫస్ట్ టైం ఎగ్జామ్ ఫెయిల్ అయ్యాను.

నేను ఆ రోజు చాలా ఏడ్చాను. తినడం మానేశాను.ఒంటరిగా  ఉండేదాన్ని.  మా నాన్న ఎప్పుడూ ధైర్యం చెప్పారు. నిజానికి మా అమ్మ నాకు ఫిఫ్త్ క్లాస్ లో ఉన్నప్పుడే కువైట్ వెళ్ళిపోయింది . అప్పటినుంచి వంట చేసుకుని స్కూల్కి కాలేజ్కి వెళ్లేదాన్ని.  అలానే చదువుకున్న. ఫస్ట్ టైం ఫెయిలయ్యాను.  ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు.  అందుకు చాలా ఏడ్చాను.  ఎలా మళ్ళీ రిపీట్ కాకూడదు అని. సప్లైలో బాగా చదివి కెమిస్ట్రీ పాసయ్యాను.  సెకండ్ ఇయర్ కి వచ్చేశాము.  మా మధ్య ఉన్న స్నేహం ఇంకా బాగా స్ట్రాంగ్ అయింది.  నానిని నేను అన్నయ్య అని పిలిచే దాన్ని.  వాడికి సొంత చెల్లెలు లేరు.  నన్ను నిజంగా సొంత చెల్లెలా చూస్తున్నాడు.  ఇంకా కేరి మంచి ఫ్రెండ్ గా ఉండేవాడు. మా బోటనీ సార్ మాతో చాలా బాగా మాట్లాడే వారు.  ఇంకా జూవాలాజి మేడం కూడా ఫిజిక్స్ కెమిస్ట్రీ మేడంకూడా చాలా బాగా ఉండేవారు. నేను స్వాతి బాగా అల్లరి చేసే వాళ్ళం. మాతో పాటు కూడా అందరితో  కలిసి బాగా మాట్లాడే వాళ్ళo.

**నన్ను స్వాతి మా జువాలజీ మేడం త్రీ మంకీస్ అని కూడా పేరు పెట్టారు.** మా బ్యాచ్ అంటే మా మేడంకి సార్ కి చాలా ఇష్టం. నేను బాగా అల్లరి చేసే దాన్ని. ఎగ్జామ్స్ లో బాగా చదివే వాళ్ళం మా బోటనీసార్ నేను క్లాస్ నుంచి బయటికి వెళ్తేనే క్లాస్ చెప్తాను అనే వాళ్ళు.  నన్ను బయటకు పంపేసి క్లాస్ చెప్పే వాళ్ళు . ఎంత అల్లరి చేసినా బాగా చదివే వాళ్ళం. ఫ్రెండ్స్ తో బాగా ఎంజాయ్ చేసేవాళ్లం. ఒక్కరోజు కూడా కాలేజ్ మానే వాళ్ళం కూడా కాదు. రెస్టారెంట్లకు సినిమాలకి కూడా వెళ్లేవాళ్లం బాగా హ్యాపీగా మా బ్యాచ్ బాగా ఎంజాయ్ చేసేవాళ్ళం అలాగే చదువు కూడా బాగా చదివే వాళ్ళం.  ఫైనల్ ఎగ్జామ్స్ కూడా బాగా రాశాము.  ఈ సారి అందరూ మంచి మార్కులతో పాసై పోయాం.  ఇప్పటికీ మా కాలేజీ మా బ్యాచ్ బాగా ఎంజాయ్ చేసేవాళ్ళం. అలాగే చదువు కూడా బాగా చదివే వాళ్ళం

ఇంటర్మీడియట్ అయిన తర్వాత మే నెల జూన్ నెల అంతా ఇంట్లో కూర్చోవడం సరిపోయింది.  బయటకు వెళ్ళడానికి వీలులేకుండా కరోనా మహమ్మారి చేసింది.  అదిలాబాద్ ఓ మహిమ చదువుకోవాలి అనుకున్న.  చదువు కూడా చదవలేకపోయాను.  నాకు బిఎస్సి నర్సింగ్ జాయిన్ అవ్వాలి ఉండేది కానీ అది అవలేదు.  తర్వాత మా ఫ్రెండ్ వచ్చి మా దగ్గరలో ఉన్న గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్లో ఆక్వా కల్చర్ కోర్సు ఉంది అని చెప్పడంతో జాయిన్ అవ్వడానికి వెళ్ళాము కాని నాకు అప్పటికే చదువు మీద ఇంట్రెస్ట్ మొత్తం పోయింది.  అలానే జాయిన్ అయ్యాను. పోనీలే ఇదే అయినా చదువుతాము అనుకున్న కానీ మాకు అది కూడా చదివే అవకాశం కూడా లేకుండా ఆ కోర్స్ తీసేశారు. తర్వాత మా సార్ సలహాల మేరకు BZC తీసుకున్నాము. ఫస్ట్ లో అంతా చదవకపోయినా తర్వాత తర్వాత చదవడం మొదలు పెట్టాను .2మిడ్ఎగ్జామ్స్ బాగా రాశాను. కష్టపడి ఫస్ట్ సెమిస్టర్ కూడా రాశాను. ఫస్ట్ ఇయర్ ఫలితాలు రాకుండానే సెకండ్ సె మ్ ఎగ్జామ్స్ కూడా రాసేసాను. మంచి మార్కులతో పాసయ్యాను.

ఇప్పుడు సెకండ్ సెమ్ ఫలితాలు గురించి వెయిట్ చేస్తున్నాము .కాలేజ్ జాయిన్ అప్పుడు కొంచెం భయం ఉండేది కానీ నాతో ఇంటర్లో చదివి చాలామంది ఫ్రెండ్స్ ఇప్పుడు నాతో పాటు చదువుతున్నారు. మేము అందరం కష్టసుఖాల్లో కూడా అన్ని విషయాలు పంచుకుంటూ ఉంటాము . అలానే ఇప్పుడు సెకండ్ ఇయర్ కి వచ్చేసాము. థర్డ్ సెమ్ ఎగ్జామ్స్ త్వరలోనే వస్తున్నాయి. ఇప్పటికి బాగా చదివి మంచి మార్కులతో పాస్ అవ్వాలని కోరుకుంటున్నా. ఇప్పటి వరకు నా జీవితం ఇలా సాగుతూ వచ్చింది. ముందు కూడా అందరితో కలిసిమెలిసి డిగ్రీ కంప్లీట్ చేయాలని అనుకుంటున్నా. ఏమవుతుందో చూడాలి మరి.

నా జీవితంలో ఎప్పుడూ నాగురించి నేనే ఇలా ఆత్మకథ రాస్తానని అనుకోలేదు. ఇలా నా గురించి రాయడం చాలా సంతోషంగా ఉంది అన్ని జ్ఞాపకాలను మళ్ళీ గుర్తు చేసుకోవడం చాలా హ్యాపీగా ఉంది.

## *శ్రీశ్రీ చమక్కులు*

**సేకరణ : Y.యేసుపాదం I.B.Com CA ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా**

శ్రీశ్రీ గారు, మీరెప్పుడైనా బట్ట తల మీద కవిత్వం రాశారా ? (రాళ్లబండి కుటుంబ రావు)

లేదండి !! నేనెప్పుడూ కాగితం మీదే రాస్తాను (శ్రీశ్రీ)

★★★★★

అట్లు చెప్పనా? (హోటల్ లో స్నేహితుడు) అట్లే కానిమ్ము (శ్రీశ్రీ)

★★★★★

మీరు నాకు ఓ నాటిక రాసి పెట్టాలి (వల్లమ్ నరసింహా రావు) ఏ నాటికైనా రాస్తాను మిత్రమా (శ్రీశ్రీ)

★★★★★

కొచ్చిన్ సిస్టర్స్ కవర్ పేజీ గా వేద్దామా (పత్రికా సంపాదకుడు) ఎందుకొచ్చిన సిస్టర్స్ (శ్రీశ్రీ)

★★★★★

చలం గారు రాసిన యోగ్యతా పత్రం చదివితే మహా ప్రస్థానం చదవక్కర లేదంటాను, మీరేమంటారు (పిచ్చి రెడ్డి)

మీరు సార్థక నామధేయులంటాను (శ్రీశ్రీ)

★★★★★

మీ శిష్యరత్నమైన ఆరుద్ర మీద మీ అభిప్రాయం ఏమిటి (విలేఖరి ) నా శిష్యుడంటే అతనొప్పుకోడు. అతగాడు రత్నమంటే నేనొప్పుకోను (శ్రీశ్రీ)

★★★★★

ఇక్కడ వేడి తేనీరు దొరుకును (హోటల్ ముందు బోర్డు)అరే!! ఇక్కడ వేడితే కానీ నీరు దొరకదా (శ్రీశ్రీ)

★★★★★

కుక్కలున్నవి జాగ్రత్త (ఓ ఇంటి ముందు బోర్డు)అరే !! ఇంతకు ముందు ఇక్కడ మనుషులు ఉండేవారే (శ్రీశ్రీ)

★★★★★



సవర భాషోద్ధారకుడు, వ్యావహారిక భాషోద్యమ నాయకుడు,తెలుగు భాషకు గొడుగు,గ్రాంథిక వాదులకు పిడుగు,ఆధునిక భాషకు ముందడుగు,గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి ౨౯.౦౮. ౧౮౬౩